JAYABHERIDAILY.COM
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రభాత జయభేరి
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
మేడ్చల్ - మల్కాజిగిరి । ఆదివారం 08-02-2026
Medchal - Malkajgiri । Sunday 08-02-2026
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
Follow: jayabherinews
సంపుటి : 02 । సంచిక : 253
పేజీలు : 8 । వెల : 5
Vol. 02 । Issue 253 । Pages : 8 । ₹: 5

విలేకర్లు కావలెను
మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?
సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?
మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!
ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..
డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...
"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...
9391 544 889 call me
jayabheripaper@gmail.com



## క్యాష్ పట్టు.. ఎన్నికల్లో కాసులు

- ఎన్నికల వేళ మద్యం, డబ్బు ఏరులై పారుతోంది
- ఒక్కొక్కరికి రూ.20 వేల చొప్పును స్పాట్ పేమెంట్
- మున్సిపల్ ఎన్నికల్లో పెద్ద సంఖ్యలో శ్రీమంతులు పోటీకి సై



**జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 7 :** తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. గెలుపే లక్ష్యంగా అన్ని పార్టీల అభ్యర్థులు వ్యూహాలు రచిస్తున్నారు. ఇక ఎన్నికల వేళ మద్యం, డబ్బు ఏరులై పారుతోంది. కొన్నిచోట్ల అయితే రాజకీయం అసలు రంగు బయటపడుతోంది. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్‌లో మొత్తం 20 వార్డులుంటాయి. ఈ మున్సిపాలిటీలో మూడు చోట్ల పోటీ రసవత్తరంగా సాగుతుంది. ఇక్కడ అభ్యర్థులు ఖర్చుకు ఏమాత్రం వెనుకాడటం లేదు. ఎంతైనా ఖర్చు చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఓ వార్డులో కండువా కప్పుకొని యువకులు ప్రచారం చేస్తే ఒక్కొక్కరికి రూ.20 వేల చొప్పును స్పాట్ పేమెంట్

...మిగతాది 2 లో



## పదేళ్ల మీ దోపిడీ చరిత్రను ఎవరూ చెరిపేయలేరు

ఆడబిడ్డల ఆర్థిక స్వావలంబనలో భాగంగా, వారిని కోటీశ్వరులను చేయాలన్న ప్రజా ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా ఈ రోజు పరిగి "ప్రజా పాలన ప్రగతి బాట" సభలో జిల్లా మహిళా సంఘాల ప్రతినిధులకు రూ.567 కోట్ల చెక్కును అందజేశాను.

*గోదావరి జలాల ద్వారా తాండూరు, పరిగి, వికారాబాద్ ప్రాంతాలను సస్యశ్యామలం చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. వచ్చే మూడేళ్లలో మక్తల్, నారాయణపేట, కొడంగల్ ఎత్తిపోతల పథకం పూర్తి చేసి 1.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని చెప్పారు.*

**జయభేరి, హైదరాబాద్ :** "ప్రజా పాలన ప్రగతి బాట" కార్యక్రమంలో భాగంగా వికారాబాద్ జిల్లా నారాయణపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. లక్ష్మీదేవిపల్లిలో రిజర్వాయర్ నిర్మాణానికి సంబంధించి భూసేకరణతో పాటు పనులు పూర్తి చేయడానికి ప్రణాళికలను చేపడుతామని వెల్లడించారు. తాండూరు పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులతో పాటు కాగ్నా నుంచి మంచినీటిని అందించే కార్యక్రమాలను పూర్తి చేస్తామని చెప్పారు. సంవత్సరం తిరిగేలోపు అప్పా జంక్షన్ నుంచి మన్నెగూడ అక్కడి నుంచి తాండూరు వరకు రోడ్డు నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. తెలంగాణ మణిహారంగా ట్రిబుల్ ఆర్, అలాగే రేడియల్ రోడ్లను పూర్తి చేస్తామని, రాబోయే రోజుల్లో వికారాబాద్ అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా మారబోతోందన్నారు. అనేక సమస్యలను అధిగమిస్తూ ప్రజా ప్రభుత్వం ముందుకు వెళుతోందని, ప్రజలంతా సహకరించాలని కోరారు. తెలంగాణలో ప్రధానంగా రైతాంగం, నిరుద్యోగ యువత, మహిళలు ప్రాధాన్యంగా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని చెబుతూ ముఖ్యమంత్రి వాటిని వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వికారాబాద్ జిల్లాలోని 6,650 స్వయం సహాయక సంఘాలకు SHG బ్యాంకు లింకేజీ, స్త్రీ నిధి కింద రూ. 567.69 కోట్ల చెక్కును మహిళా ప్రతినిధులకు అందజేశారు.

## ముహూర్తాలు చూస్తున్నాం..

- మూడునెలల్లోనే అది జరుగుతుంది: కవిత



2 లో

**జయభేరి, హైదరాబాద్ :** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత తాజాగా సంచలన ప్రకటన చేశారు. త్వరలోనే సొంతంగా పార్టీ ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించిన కవిత ఈ ప్రక్రియ మూడు నెలల్లో పూర్తి కావచ్చని ఇటీవల ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జూబ్లీహిల్స్ లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో మీడియాతో చిట్ చాట్ చేసిన కవిత ఈ క్రమంలోనే ఈ వ్యాఖ్యలు చేశారు.

## కాంగ్రెసోళ్లు బంగారం ఇచ్చేవాళ్లు కాదు.. మెడలో పుస్తెలతాడు ఎత్తుకెళ్లే బ్యాచ్

- ఫ్రీ బస్సు పేరుతో రేవంత్ రెడ్డి మహిళలను మోసం
- మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామని చెప్పి మోసం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**జయభేరి, కామారెడ్డి, ఫిబ్రవరి 7 :** కాంగ్రెసోళ్లు బంగారం ఇచ్చేవాళ్లు కాదు.. మెడలో పుస్తెల తాడు ఎత్తుకెళ్లే బ్యాచ్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ నేతలు దండుపాళ్యం బ్యాచ్.. స్టువర్టుపురం దొంగలని ఎద్దేవా చేశారు. కామారెడ్డి జిల్లా బాన్సువాడలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో కేటీఆర్ పాల్గొన్నారు. ముందుగా కొయ్యగుట్టలో అమరవీరుల స్తూపం వద్ద కేటీఆర్ నివాళులర్పించారు. కొయ్యగుట్ట నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్దన్‌తో కలిసి ఆయన భారీ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మోసాలను ఎండగట్టారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ 420 హామీలు ఇచ్చిందని.. వాటిలో ఒక్క హామీనైనా నెరవేర్చిందా అని కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో తులం బంగారం లేదు.. స్కూటీలు లేవు.. ఆరు గ్యారెంటీలు లేవని విమర్శించారు. రైతుబంధు లేదు.. రైతు భరోసా లేదని అన్నారు. మహిళలకు నెలకు

...మిగతాది 2 లో



## హైదరాబాద్ హైటెక్ సిటీ అమరావతి క్వాంటం వ్యాలీ

**"నవ్యాంధ్ర రాజధాని అమరావతిలో.. అద్భుత ఘట్టం ఆవిష్కృతమైంది. యావత్ ప్రపంచ దృష్టిని ఆకర్షించేలా... క్వాంటం వ్యాలీ టవర్స్‌కి పునాదిరాయి పడింది. అతిరథుల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమం.. ఆద్యంతం గొప్పగా సాగింది. రాష్ట్ర భవితకు బలమైన భరోసానిచ్చింది.**

**జయభేరి, అమరావతి :** ఏపీ రాజధాని అమరావతిలో క్వాంటం వ్యాలీ భవన నిర్మాణాలకు శంకుస్థాపన జరిగింది. కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ ముఖ్యఅతిథిగా హాజరైన ఈ కార్యక్రమంలో.. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఐటీ మంత్రి మంత్రి లోకేష్ సహా... ఐటీ నిపుణులు, పరిశోధకులు పాల్గొన్నారు. అమరావతి క్వాంటం వ్యాలీ.. భారతదేశ భవిష్యత్తుగా అభివర్ణించారు కేంద్రమంత్రి జితేంద్ర సింగ్.

...మిగతాది 2 లో

## నమ్మకం భారతదేశానికి అతిపెద్ద ఆస్తి


- ఆర్థికవృద్ధితో చరిత్ర సృష్టించబోతున్నాం : ప్రధాని మోదీ



2 లో

**జయభేరి, న్యూఢిల్లీ:** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల పర్యటన కోసం ఫిబ్రవరి 07 మలేషియా చేరుకున్నారు. కౌలాలంపూర్ విమానాశ్రయానికి చేరుకున్న ఆయనను మలేషియా ప్రధానమంత్రి అన్వర్ ఇబ్రహీం స్వయంగా స్వాగతించారు. ఆ తర్వాత, ఆయన తన సొంత కారులో ప్రధాని మోదీని తీసుకెళ్లారు. అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారతీయ సమాజాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. మలేషియాలోని భారతీయ సంతతికి చెందిన వారిని ఉద్దేశించి మాతృ భాషలో పలకరించారు ప్రధాని మోదీ. వణ్ణక్కం, నమస్కారం.. బాగున్నారా అంటూ ప్రధాని మోదీ తన ప్రసంగాన్ని ప్రారంభించారు.

## ఇప్పట్లో కోలుకోవడం కష్టమే..!



2 లో

- భారత్ దెబ్బకు పాకిస్థాన్ అతలాకుతలం

**జయభేరి, న్యూఢిల్లీ:** భారత్ నుండి చవకైన వ్యాక్సిన్ల సరఫరా నిలిచిపోవడం పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర భారం మోపిందని ఆరోగ్య శాఖ మంత్రి ముస్తఫా కమల్ తాజాగా తెలిపారు. 2025 మే నెలలో జరిగిన ఘర్షణల తర్వాత ఈ సరఫరా నిలిచిపోయింది. గతంలో పాకిస్తాన్, గ్లోబల్ అలయన్స్ ఫర్ వ్యాక్సిన్స్ అండ్ ఇమ్యునైజేషన్ ద్వారా చవకైన వ్యాక్సిన్‌లను కొనుగోలు చేసేది. GAVI అనేది ప్రపంచంలోని అత్యంత పేద దేశాల పిల్లలకు వ్యాక్సిన్‌లను అందించడానికి కృషి చేసే ఒక గ్లోబల్ పబ్లిక్ ప్రైవేట్ హెల్త్ పార్టనర్ షిప్. మంత్రి కమల్ ప్రకారం, GAVI పాకిస్తాన్‌కు కొనుగోలు మధ్యవర్తిగా, ఆర్థిక భాగస్వామిగా వ్యవహరించి భారత్ నుండి వ్యాక్సిన్‌లను పొందడంలో సహాయపడింది. ఉద్రిక్త సంబంధాలున్నప్పటికీ, భారతీయ ఫార్మా కంపెనీలు ఉత్పత్తి చేసిన నాణ్యమైన, చవకైన వ్యాక్సిన్ లను GAVI అందించగలిగింది.

## ఏం ధైర్యం రా సామి..

- పొలం గెట్లలో పరుగెడుతున్న పాముకు చుక్కలు చూపించిన లిటిల్ మాస్టర్!



2 లో

పాము పేరు వింటేనే చాలా మంది భయంతో వణికిపోతారు. అయితే కొందరు మాత్రం ఎంతో ధైర్యంగా వాటిని పట్టుకుని, ఆటబొమ్మల్లా ఆడిస్తుంటారు. కొంతమంది పిల్లలు చాలా ధైర్యంగా ఉంటారు.

## ఎప్‌స్టీన్ ఫైల్స్.. అంతులేని కథ

2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## క్యాష్ పట్టు..

ఇస్తున్నాడు ఓ ప్రధాన పార్టీ అభ్యర్థి. ప్రత్యర్థి కూడా ఏమాత్రం వెనక్కి తగ్గటం లేదు. అంతే పెద్దమొత్తంలో నగదు ఇస్తానని ఆశచూపుతున్నాడు. దీంతో ఉదయం ఒక పార్టీలో ఉంటే.. సాయంత్రానికి మరోక పార్టీలో చేరిపోతున్నారు సదరు యువకులు. అటుఇటు పార్టీలు మారుతున్నారు. మరో రెండు వార్డుల్లోనూ పార్టీ కండువాలను కప్పుకొంటే రూ.10వేల వరకు ఇస్తున్నారు. భలే మంచి బేరం దొరికిందంటూ యువకులు సొమ్ము చేసుకుంటున్నారు. ఇక మున్సిపల్ ఎన్నికల్లో పెద్ద సంఖ్యలో శ్రీమంతులు పోటీలో నిలిచారు. స్థిరాస్తి, మైనింగ్, కాంట్రాక్టర్లు, మద్యం వ్యాపారాల్లో ఉన్నవారు పోటీకి సై అంటున్నారు. గతంలో ప్రజా జీవితంలో ఉన్నవారు, రాజకీయాల్లో క్రియాశీలకంగా ఉన్న ఫ్యామిలీల నుంచే పోటీ చేసేవారు. ప్రస్తుతం రూటు మారింది. ఎన్నికలంటే ఖర్చుతో కూడిన వ్యవహారం. దీంతో బాగా డబ్బున్న వారు ఎన్నికల్లో పోటీ చేసి తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సిద్ధమయ్యారు. దీంతో సమాజం పట్ల అవగాహన, సేవాభావం కలిగిన వారు డబ్బులేనిదే రాజకీయం చేయలేమని పోటీకి వెనకడుగు వేస్తున్నారు. ఈ డబ్బు రాజకీయాలు మన వల్ల కాదని ఎన్నికల బరి నుంచి తప్పుకుంటున్నారు. రాష్ట్రంలో ఫిబ్రవరి 11న ఎన్నికలు జరగనుండగా.. ఫిబ్రవరి 13న కౌంటింగ్ జరగనుంది. ఫిబ్రవరి 16న మేయర్లు, డిప్యూటీ మేయర్లు, ఛైర్‌పర్సన్లు, వైస్‌పర్సన్లు ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ ఎన్నికల్లో 2,996 వార్డులకు 12,944 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు.

## ముహూర్తాలు చూస్తున్నాం..

గతంలో బీఆర్ఎస్ పార్టీలో పనిచేసిన కవిత నిజామాబాద్ ఎంపీగా, ఎమ్మెల్సీగాను పనిచేశారు. బీఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేయడంతో, బిఆర్ఎస్ పార్టీతో పాటు ఎమ్మెల్సీ పదవికి కూడా రాజీనామా చేసిన కవిత రాజకీయంగా యాక్టివ్ గా పని చేస్తున్నారు. ఇప్పటికే పలు జిల్లాలలో పాదయాత్రలు చేసి ప్రజల సమస్యలను తెలుసుకున్న కవిత త్వరలో రాజకీయ పార్టీ ప్రారంభిస్తానని ఇప్పటికే ప్రకటించారు. ప్రకటనకు ముహూర్తాలు చూస్తున్న కవిత అయితే ఈ క్రమంలోనే తాజాగా ముహూర్తాలు చూస్తున్నామని మూడు నెలల్లో ప్రక్రియను పూర్తి చేస్తామని, త్వరలోనే రాజకీయ పార్టీ ప్రకటన ఉంటుందంటూ మరోమారు స్పష్టం చేశారు కవిత. ఇదే సమయంలో తెలంగాణ రాజకీయాలలో విమర్శలపైన మాట్లాడిన ఆమె తెలంగాణలో రాజకీయ విమర్శలు హద్దు మీరుతున్నాయి అన్నారు. వ్యక్తులను, జాతిని కించపరిచే వ్యాఖ్యలు ఆమోద యోగ్యం కావని కవిత పేర్కొన్నారు. కేసీఆర్ ను ఎదుర్కొనే ధైర్యం రేవంత్ రెడ్డికి లేదు తెలంగాణ చరిత్రలో కేసీఆర్‌కు ప్రత్యేక స్థానం ఉందని, దాన్ని ఎవరూ చెరిపేయలేరని స్పష్టం చేశారు. రాజకీయంగా కేసీఆర్ ను ఎదుర్కొనే ధైర్యం రేవంత్ రెడ్డికి లేదని విమర్శించారు. ఇదే సమయంలో రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ టాపింగ్ వ్యవహారంపైన కవిత స్పందించారు. ఈ కేసులో ఆదేశాలు ఇచ్చిన పెద్ద చేపను వదిలేసి, చిన్నచేప అయిన డీఎస్పీ ప్రణీత్ రావు పైన సిట్ అధికారులు చర్యలు తీసుకున్నారని కవిత ఆరోపించారు.

**టీవీ సీరియల్ లా ఫోన్ ట్యాపింగ్ కేసు**

ఈ కేసు టీవీ సీరియల్ లాగా సాగుతుందని, పెద్ద చేపలను వదిలేసి చిన్న చేపలను పట్టుకుంటున్నారు అంటూ కవిత వ్యాఖ్యలు చేశారు. ఇంతేకాదు తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఈ నెల 12వ తేదీన ఆర్టీసీ కళ్యాణమండపంలో తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సభ నిర్వహించనున్నట్టు కవిత వెల్లడించారు. అమరవీరుల కుటుంబాలు ఉద్యమకారుడు తెలంగాణ వాదులు ఈ కార్యక్రమానికి హాజరుకావాలని ఆమె పిలుపునిచ్చారు.

## అమరావతి క్వాంటం వ్యాలీ

ఇది డిజిటల్ సెక్యూరిటీని మరింతగా పెంచుతుందన్నారు. వైద్యరంగంలోనూ క్వాంటం కంప్యూటింగ్ ఉపయోగాలు అనేకం ఉన్నాయన్న కేంద్రమంత్రి... దేశం ఇవాళ పవిత్రమైన అమరావతి నుంచి క్వాంటం జర్నీని ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. అమరావతి, ఆంధ్రప్రదేశ్‌తో పాటు భారత్‌కు కూడా ఇదొక చారిత్రాత్మక రోజన్నారు చంద్రబాబు. ఇవాళ క్వాంటం వ్యాలీ భవనాలకు మాత్రమే పునాది వేయలేదన్న సీఎం.. గ్లోబల్ క్వాంటం రెవల్యూషన్‌లో భాగమయ్యే నిపుణుల ఉత్పాదక కేంద్రానికి కూడా పునాది వేసుకుంటున్నామని చెప్పారు. ఐక్య రాజ్యసమితి కూడా ఈ ఏడాదిని ఇంటర్నేషనల్ ఇయర్ ఆఫ్ క్వాంటం సైన్స్ అండ్ టెక్నాలజీగా ప్రకటించిందనే విషయాన్ని గుర్తు చేశారు చంద్రబాబు. హైదరాబాద్ హైటెక్ సిటీ తరహాలోనే... క్వాంటం టెక్నాలజీకి కేంద్రంగా అమరావతిని మారుస్తామని చెప్పారు. అమరావతిని ప్రపంచంలో టాప్ త్రీ క్వాంటం వ్యాలీల్లో ఒకటిగా తీర్చిదిద్దాలన్నదే తమ లక్ష్యమన్నారు మంత్రి నారాలోకేష్. హైదరాబాద్ ఇండియా ఐటి రివల్యూషన్‌కు కారణం అయితే... ఏపిలోని అమరావతి... క్వాంటం రెవెల్యూషన్‌కు కేంద్రంగా మారుతుందని చెప్పారు. అట్టహాసంగా జరిగిన అమరావతి క్వాంటమ్ వ్యాలీ శంకుస్థాపన కార్యక్రమం అనంతరం... 15 భాగస్వామ్య సంస్థలతో ఎంవోయూలు కుదరడం విశేషం. అత్యధికంగా క్వాంటం హార్డ్‌వేర్ అభివృద్ధికి 6 సంస్థలతో అవగాహనా ఒప్పందం జరిగింది.

## కాంగ్రెసోళ్లు బంగారం ఇచ్చేవాళ్లు కాదు

రూ.2500 ఇస్తామని చెప్పి మోసం చేశారని అన్నారు. అసలు కాంగ్రెస్ చెప్పిన నాలుగు వేల పెన్షన్ ఎవరికైనా వస్తుందా అని ప్రశ్నించారు. ఫ్రీ బస్సు పేరుతో రేవంత్ రెడ్డి మహిళలను మోసం చేస్తున్నాడని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ మనిషి కాదు అని అన్నారు. మోదీ, రేవంత్ రెడ్డి ఇద్దరూ తోడు దొంగలని ఆరోపించారు. రేవంత్, ప్రధాని మోదీ మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌నే గెలిపించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.రేవంత్ రెడ్డి ఏనాటికైనా బీజేపీ మనిషే, ఆయన కప్పుకున్న ముసుగు తొలగించి చూడాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రజలను కోరారు. రేవంత్ ఏనాటికీ కాంగ్రెస్ మనిషి కాలేదని, ఆయన ముందు నుంచి బీజేపీ మనిషి అని, రేవంత్ ముమ్మాటికి బడే భాయ్ తమ్ముడు అని కేటీఆర్ అన్నారు. అందుకే రాష్ట్రంలోని మైనారిటీలు, మత రాజకీయాలను వ్యతిరేకించే ప్రతి ఒక్కరూ రేవంత్ రెడ్డి కప్పుకున్న బీజేపీ ముసుగును తొలగించి చూడాలని, ఆయన లోపల ఉన్న బీజేపీ నాయకుడిని గుర్తించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.అధికారంలో ఉన్నాం కాబట్టి మున్సిపల్ ఎన్నికల్లో మాకు ఓటు వేయాలని కాంగ్రెస్ చెప్తున్న వాదన అర్థరహితమన్నారు. అధికారంలో ఉండి గత రెండు సంవత్సరాల్లో ఏం చేశారో కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పాలన్నారు. ఒకవేళ రానున్న రెండు సంవత్సరాల పాటు అధికారంలో ఉంటే.. ఆ తరువాత మా ప్రభుత్వం వస్తుందని, అప్పుడు ఖచ్చితంగా పట్టణాలను కాంగ్రెస్ కంటే గొప్పగా గతంలో మాదిరి అభివృద్ధి చేస్తామని కేటీఆర్ అన్నారు. మైనారిటీలకు, బీసీలకు భారీ ఎత్తున బడ్జెట్ ఇస్తామని చెప్పి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి ఖచ్చితంగా ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలైతే కాంగ్రెస్ పార్టీ ప్రయోజనాలు పొందిన వాళ్లు మాత్రమే ఆ పార్టీకి ఓటు వేయాలని, మిగిలిన వాళ్లు ఆ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఓటు వేయాలని పిలుపునిచ్చారు. రూ. 4000 పెన్షన్, రూ. 2500 రూపాయలు మహిళలకు, మరోవైపు విద్యా భరోసా కార్డు గానీ, రైతు భరోసా గానీ, కళ్యాణ లక్ష్మి, తులం బంగారం వచ్చిన వాళ్లు మాత్రమే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కేటీఆర్ ప్రజలకు పిలుపునిచ్చారు. కానీ ఇవేవీ ఇవ్వకుండా మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీలోకి పోచారం శ్రీనివాస్ రెడ్డి ఎందుకు పోయారో బాన్సువాడ ప్రజలకు సమాధానం చెప్పవలసిన అవసరం ఉందని కేటీఆర్ డిమాండ్ చేశారు.

## మాజీ మంత్రి జోగి రమేష్ పై వరుస కేసు

**జయభేరి, మైలవరం :**

మాజీ మంత్రి జోగి రమేష్ పై వరుస కేసులు నమోదయ్యాయి. పోలీస్ నిబంధనలకు విరుద్ధంగా అనుమతి లేకుండా ర్యాలీ చేసినందుకు కేసు, మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి పర్యటనకు జనాభా సమీకరణ చేశారని కేసు నమోదు అయింది. ట్రాఫిక్ కు ఇబ్బంది కలిగించి... న్యూసెన్స్ చేశారని కేసులు పెట్టారు,. సెక్షన్ 223, 189 ( 2), 292, 125(2), 126(2), 132, 190, బిఎన్ ఎస్ అండ్ సెక్షన్ 32, 188, 143,290,336,341,353r/w149 ప్రకారం కేసులు నమోదయ్యాయి.

# ఎప్‌స్టీన్ ఫైల్స్.. అంతులేని కథ

ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన జెఫ్రీ ఎప్‌స్టీన్ సెక్స్ కుంభకోణం సెగలు ఇప్పుడు ఒక్కొక్క దేశాన్ని తాకుతున్నాయి.. అమెరికాలో సంచలనం సృష్టించిన జెఫ్రీ ఎప్‌స్టీన్ కేసులోని రహస్య పత్రాలను 'ఎప్‌స్టీన్ ఫైల్స్' అంటున్నారు. ఇటీవల అమెరికా ప్రభుత్వం ఈ పత్రాలను బహిర్గతం చేయడంతో ప్రపంచవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. ఎప్‌స్టీన్ అమెరికన్ బిలియనీర్. మైనర్ బాలికలను లైంగిక అక్రమ రవాణా చేసినట్లు నిర్ధరణ అయింది. 2019లో ఎప్‌స్టీన్ జైలులో ఉండగానే ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ కేసు దర్యాప్తులో భాగంగా సేకరించిన కోర్టు పత్రాలు, సాక్ష్యాలు, విమాన ప్రయాణ వివరాలు, కాంటాక్ట్ లిస్టులను ప్రభుత్వం విడతల వారీగా విడుదల చేస్తూ వస్తోంది.అమెరికా, బ్రిటన్ ఇలా ఎన్నో దేశాలను వణికిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాల్లోని కుబేరుల్ని సైతం షేక్ చేస్తున్న అంశం ఎప్‌స్టీన్ ఫైల్స్. చాలా ఏళ్లుగా ఈ విషయంలో చర్చ జరుగుతూనే ఉన్న.. ఇటీవల వరుసగా ఇందులోని విషయాలు బయటకు వచ్చాయి. అప్పటివరకు వీటి గురించి బహిరంగంగా మాట్లాడని సెలబ్రిటీలు, సెలబ్రిటీలు భార్యలు కూడా ఇప్పుడు మాట్లాడుతున్నారు. ఇప్పుడు ఈ రొచ్చు బాలీవుడ్‌కి తాకింది. హిందీ సినిమాకు చెందిన ఇద్దరి పేర్లు ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో ఉన్నాయంటూ ప్రచారం జరుగుతోంది. వారే దర్శక నటుడు అనురాగ్ కశ్యప్, దీపక్ చోప్రా. దీంతో ఇప్పుడు బాలీవుడ్‌లో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది.ఎప్‌స్టీన్‌కు సంబంధించిన ఓ ఈవెంట్ కోసం అనురాగ్ కశ్యప్ 2017లో బీజింగ్ వెళ్లారంటూ పుకార్లు వచ్చాయి. వీటిపై అనురాగ్ కశ్యప్ స్పందించి ఖండించారు. "వక్తగా నాకు నెలకు చాలా ఆహ్వానాలు వస్తుంటాయి. అరుదుగా వాటిపై స్పందిస్తుంటా. అయితే నా జీవితంలో ఇప్పటివరకూ బీజింగ్ వెళ్లలేదు" అని క్లారిటీ ఇచ్చేశారు. ఇక దీపక్ చోప్రా మాట్లాడుతూ నేనెప్పుడూ నేరపూరిత కార్యకలాపాల్లో భాగం కాలేదు. ఎప్‌స్టీన్‌తో నా పరిచయం పరిమితమైనది. వివాదాస్పద లైంగిక నేరాల ఘటనతో నాకు సంబంధం లేదు అని చెప్పేశారు.అయితే ఈ పత్రాల్లో ప్రపంచ ప్రఖ్యాత వ్యక్తుల పేర్లు ఉండటం కలకలం రేపుతోంది. అయితే, ఒక వ్యక్తి పేరు ఈ ఫైల్స్‌లో ఉన్నంత మాత్రాన అతను నేరం చేసినట్లు కాదు. కొందరు కేవలం ఆయనకు తెలిసిన వారు, లేదంటే ఆయన విమానంలో ప్రయాణించిన వారు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ ఫైల్స్‌ను పూర్తిగా విడుదల చేసేందుకు ఉద్దేశించిన బిల్లుపై ఇటీవల సంతకం చేశారు. దీనివల్ల దాదాపు 30 లక్షల పేజీల డాక్యుమెంట్లు, 2 వేల వీడియోలు బయటకు వచ్చే అవకాశం ఉంది. అప్పుడు ఇంకా చర్చ జరుగుతుం ప్రభుత్వాన్ని తాకాయి. ఇప్పటికే ఎప్‌స్టీన్‌తో సంబంధాలపై బిల్‌గేట్స్ స్పందించి.. బాధితులకు క్షమాపణలు చెప్పగా.. ఇప్పుడు బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ అందరికీ సారీ చెప్పారు. ముఖ్యంగా ఎప్‌స్టీన్‌తో అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్నాయనే




ఆరోపణలు ఎదుర్కొంటున్న పీటర్ మాండెల్సన్‌ను గతంలో అమెరికాకు బ్రిటన్ రాయబారిగా నియమించినందుకుగాను ఆయన పశ్చాత్తాపం వ్యక్తం చేశారు.

ఎప్‌స్టీన్ బాధితులకు జరిగిన అన్యాయాన్ని దృష్టిలో ఉంచుకుని ఆయన ఈ క్షమాపణలు తెలిపారు. అమెరికాలో బ్రిటన్ రాయబారి వంటి అత్యంత కీలకమైన పదవిని పీటర్ మాండెల్సన్‌కు కట్టబెట్టడం అప్పట్లో పెద్ద చర్చకు దారితీసింది. అయితే మాండెల్సన్ తనవద్ద అబద్ధాలు చెప్పి ఆ పదవిని దక్కించుకున్నారని ప్రధాని కీర్ స్టార్మర్ ఆరోపించారు. జెఫ్రీ ఎప్‌స్టీన్ తనకు అంతగా పరిచయం లేని వ్యక్తి అని, అతనితో ఎలాంటి లోతైన సంబంధాలు లేవని మాండెల్సన్ నమ్మించారని ప్రధాని వెల్లడించారు. ఆయన మాటలను నమ్మి చేసిన నియామకం ఇప్పుడు ప్రభుత్వానికి తలవంపులు తెచ్చిందని స్టార్మర్ అంగీకరించారు.పీటర్ మాండెల్సన్ 2024 డిసెంబరులో రాయబారిగా బాధ్యతలు చేపట్టారు. అయితే 2008లోనే ఎప్‌స్టీన్ లైంగిక నేరాల కేసులో దోషిగా తేలినప్పటికీ.. మాండెల్సన్ ఆయనతో స్నేహాన్ని కొనసాగించినట్లు కొన్ని ఈమెయిల్స్, మరికొన్ని పత్రాలు బయటకు వచ్చాయి. ఇలా వీరిద్దరి మధ్య ఉన్న సంబంధంలోని చీకటి కోణాలు వెలుగులోకి రావడంతో స్టార్మర్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ఒత్తిడి పెరిగింది. ఈ పరిణామాల నేపథ్యంలోనే గతేడాది సెప్టెంబరులో ప్రధాని కీర్ స్టార్మర్ పీటర్ మాండెల్సన్‌ను పదవి నుంచి తొలగించారు.అమెరికా ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన మరిన్ని పత్రాలు మాండెల్సన్ చుట్టూ ఉచ్చును మరింత బిగించాయి. 2008 ప్రపంచ ఆర్థిక సంక్షోభం సమయంలో బ్రిటన్ ప్రభుత్వానికి సంబంధించిన కొన్ని అత్యంత సున్నితమైన సమాచారాన్ని మాండెల్సన్ ఎప్‌స్టీన్‌తో పంచుకున్నట్లు ఈ పత్రాలు తెలుపుతున్నాయి. దేశ ప్రయోజనాలకు భంగం కలిగించేలా ఒక లైంగిక నేరగాడితో సమాచారాన్ని పంచుకోవడం బ్రిటన్ రాజకీయాల్లో తీవ్ర ప్రకంపనలు సృష్టిస్తోంది. కేవలం స్నేహం మాత్రమే కాకుండా.. వీరి మధ్య ఆర్థిక లావాదేవీలు కూడా జరిగినట్లు ఆధారాలు లభ్యం అయ్యాయి.2003, 2004 మధ్యకాలంలో పీటర్ మాండెల్సన్, ఆయన భాగస్వామి రీనాల్డో అవిలా ద సిల్వాకు సంబంధించిన బ్యాంకు ఖాతాలకు ఎప్‌స్టీన్ సుమారు 75 వేల డాలర్ల (భారత కరెన్సీలో సుమారు రూ. 63 లక్షలకు పైగా) మేర చెల్లింపులు చేశాడని వెల్లడి అయింది. ఇంతటి నేర చరిత్ర ఉన్న వ్యక్తితో ఆర్థిక సంబంధాలు కలిగి ఉండి కూడా, రాయబారిగా కొనసాగడం బాధితులను మరింత ఆవేదనకు గురిచేసిందని ప్రధాని పేర్కొన్నారు.ఎప్‌స్టీన్ ఫైళ్లలో విడుదలైన నగ్న ఫోటోలు, వీడియోలు బ్లర్ చేయకుండా చాలా రోజులుగా ఆన్‌లైన్‌లో ఉన్నాయి.

ఈ తప్పు గురించి అమెరికా అధికారులను ముందే హెచ్చరించినా, ఆ కంటెంట్ కొన్ని రోజుల పాటు ఆన్‌లైన్‌లోనే ఉండిపోయింది. దీంతో బాధితులకు భర్తీ చేయలేని నష్టం కలిగింది' అని న్యాయవాదులు అంటున్నారు.ఎప్‌స్టీన్ బాధితులైన అనేక మందిని గుర్తించగలిగే సమాచారం కలిగిన వేలాది పత్రాలలో భాగమని న్యాయవాదులు చెబుతున్న ఫైల్స్‌ను వెరిఫై పరిశీలించింది.ఎప్‌స్టీన్ ఫైళ్లలో భాగంగా దాదాపు 40 వేర్వేరు చిత్రాలు ప్రచురించారని న్యూయార్క్ టైమ్స్ శుక్రవారం రిపోర్ట్ చేసినటప్పుడు బాధితుల సంఘాలు మొదట ఈ విషయం గురించి మాట్లాడాయి.బాధితులు పేర్లు, చిత్రాలను సరిగ్గా సవరించే వరకు వెబ్‌సైట్‌ను మూసివేయాలని కోరిన తర్వాత, సమస్యను త్వరగా పరిష్కరించేందుకు న్యాయశాఖ అంగీకరించిందని మంగళవారం న్యూయార్క్ జడ్జ్ ఒకరు తెలిపారు."సాంకేతిక లేదా మానవ తప్పిదం" కారణంగా ఫైల్స్ అప్‌లోడ్ అయ్యాయని పేర్కొంటూ, న్యాయశాఖ తన వెబ్‌సైట్ నుంచి వేలాది పత్రాలను తొలగించింది . కొత్త అభ్యర్థనలను పరిశీలిస్తూనే ఉందని, అలాగే తదుపరి సవరణ అవసరమయ్యే ఇతర పత్రాలు ఏవైనా ఉన్నాయా అని తనిఖీ చేస్తున్నట్టు ఆ విభాగం తెలిపింది.అంతకుముందు రోజే రిడక్షన్ లోపాలను సరిచేస్తున్నట్లు అమెరికా ప్రభుత్వం పేర్కొన్నప్పటికీ, బుధవారం కూడా చాలా చిత్రాలు ఆన్‌లైన్‌లో ఉన్నాయని వెరిఫై గుర్తించింది. ఈ విషయంపై స్పందన కోసం న్యాయశాఖను సంప్రదించింది బీబీసీ వెరిఫై. రిడక్షన్ చేయని ఫైళ్ల పేర్లను కూడా ఇచ్చింది."జరిగిన నష్టం పూడ్చలేనిది" అని బాధితుల తరపు న్యాయవాది బ్రాడ్ ఎడ్వర్డ్స్ ఒక ప్రకటనలో తెలిపారు. వెరిఫై గుర్తించిన నాలుగు చిత్రాలలో పాక్షికంగా దుస్తులు ధరించిన యువతుల ముఖాలు, శరీరాలు బ్లర్ చేయకుండా కనిపించాయి.ప్రముఖులతో ఎప్‌స్టీన్ సంభాషణలకు సంబంధించిన ఆధారాల కోసం విడుదల చేసిన లక్షల కొద్దీ ఫైళ్లను సాధారణంగా శోధించినప్పుడు అవి కనిపించాయి.కొన్ని పత్రాలలో కొంతమంది ఫోటోలను తొలగించినట్లు కనిపిస్తోంది. కానీ మరోచోట తొలగించలేదు. ఒక పత్రంలో ఒకే చిత్రానికి రెండు వెర్షన్లు ఉన్నాయి. ఒక ఫోటోలో ముఖాన్ని నల్లరంగు చతురస్రంతో కప్పేశారు. మరొక చిత్రంలో ముఖం కనిపిస్తుంది.మరో వీడియోలో ఒకరు షర్ట్‌ను పైకెత్తి కెమెరా వైపు తన రొమ్ములను చూపిస్తున్నట్లు గుర్తించారు.

## ఇప్పట్లో కోలుకోవడం కష్టమే..!

కోవిడ్19 మహమ్మారి సమయంలో COVAX సదుపాయం కింద మిలియన్ల కొద్దీ వ్యాక్సిన్‌లు భారత్ నుండి సేకరించబడ్డాయి. "ప్రస్తుతం పాకిస్తాన్ ఏటా సుమారు $400 మిలియన్ల విలువైన వ్యాక్సిన్‌లను దిగుమతి చేసుకుంటోందని మంత్రి కమల్ తెలిపారు. ఇందులో 49 శాతం వ్యయం GAVI ద్వారా అంతర్జాతీయ సంస్థలు, మిగిలిన 51 శాతం పాకిస్థాన్ భరిస్తోంది. 2031 నాటికి అంతర్జాతీయ మద్దతు ముగుస్తుందని, స్థానిక ఉత్పత్తి లేకపోతే దిగుమతి బిల్లు $1.2 బిలియన్లకు చేరుకుంటుందని ఆయన హెచ్చరించారు. ప్రపంచంలో ఐదవ అత్యధిక జనాభా (సుమారు 240 మిలియన్లు).. ఏటా 6.2 మిలియన్ల జననాలతో పాకిస్థాన్ లో వ్యాక్సిన్‌ల డిమాండ్ భారీగా ఉంది. ప్రభుత్వం పౌరులకు 13 రకాల వ్యాక్సిన్‌లను ఉచితంగా అందిస్తోంది, అయితే ఏవీ దేశీయంగా ఉత్పత్తి కావడం లేదు. అంతర్జాతీయ సహాయం దిగుమతి వ్యయాన్ని అదుపులో ఉంచింది, కానీ ఈ పరిస్థితి మారనుందని మంత్రి హెచ్చరించారు. దాతల మద్దతు కోసం ఎదురు చూచకుండానే, పాక్ ప్రభుత్వం స్థానికంగా వ్యాక్సిన్ల ఉత్పత్తికి సన్నాహాలు మొదలుపెట్టింది. దేశం సమీప భవిష్యత్తులో వ్యాక్సిన్ ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించాలని లక్ష్యంగా పెట్టుకుందని ఆయన తెలిపారు. ఇది దేశంపై పడే ఆర్థిక భారాన్ని తగ్గించుకోవడానికి కీలకమని పేర్కొన్నారు. ఈ సరఫరా నిలిపివేతకు కారణమైన 2025 మే నెల సంఘర్షణలో, 26 మంది పౌరుల మరణానికి దారితీసిన పహల్గామ్ దాడికి ప్రతీకారంగా భారత్ 'ఆపరేషన్ సింధూర్'ను ప్రారంభించింది. మే 7న మొదలైన ఈ ఆపరేషన్ పాకిస్తాన్‌లోని ఉగ్రవాద స్థావరాలను, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను లక్ష్యంగా చేసుకుంది. ఈ దాడులు నాలుగు రోజుల పాటు తీవ్ర ఘర్షణలకు దారితీశాయి. మే 10న సైనిక చర్యల విరమణ ఒప్పందంతో ఇది ముగిసింది. ఈ సంఘర్షణ ఫలితంగానే భారత వ్యాక్సిన్ల సరఫరా ఆగిపోయింది.

## ఏం ధైర్యం రా సామి..

అది మాటల్లో చెప్పలేనిది. వారి ధైర్యం చూస్తే పెద్దలకు సైతం చెమటలు పట్టిస్తుంది. సాధారణంగా, పాములను చూడగానే జనం అమాడ దూరం పారిపోతాము. తాజాగా ఓ పిల్లాడు పామును పట్టుకుని పొలం గట్టుపై నిర్భయంగా ఓ ఆటాడుకున్నాడు. ఇందుకు సంబంధించిన ఒక షాకింగ్ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అది అందరినీ ఆశ్చర్యపరిచింది. ఆందోళనకు గురిచేసింది. నీటితో నిండిన పొలంలోకి భారీ విష సర్పం వచ్చింది. అక్కడే ఉన్న ఒక పిల్లవాడు పామును పట్టుకోవడానికి ప్రయత్నించాడు. ఆ పిల్లవాడి ముఖంలో ఏమాత్రం భయం కనిపించలేదు. బదులుగా పామును పట్టుకోవాలనే అతని ఆత్రుత స్పష్టంగా కనిపించింది. ఆశ్చర్యకరంగా, పొలంలో పారిపోతున్న పామును వెంటపడి మరీ, అతను పామును పట్టుకోగలిగాడు. పాము అతన్ని కాటు వేయడానికి శతవిధాలుగా ప్రయత్నించింది. కానీ ఆ పిల్లవాడు తాను నిపుణుడిలాగా దానికి ఏమాత్రం అవకాశం ఇవ్వలేదు. ఉత్కంఠభరితంగా సాగిన ఈ సన్నివేశం అందరినీ నిర్ఘాంతపోయేలా చేసింది. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో సంచలనం సృష్టిస్తోంది. ఆ పిల్లాడి ధైర్యానికి అందరు ఫిదా అవుతున్నారు. ఈ అద్భుతమైన వీడియోను సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఇన్‌స్టాగ్రామ్‌లో @Khadiza_kbc ఖాతా ద్వారా షేర్ చేశారు. "నిజమైన ఖదీజా ఆటగాడు! ఒక చిన్న మాస్టర్ చేసిన గొప్ప ఘనకార్యం. నగరవాసులు బల్లులకు భయపడతారు, కానీ ఇక్కడ చిన్న మాస్టారు పాముతో ఆడుకుంటున్నాడు." అనే కాప్షన్ ఇచ్చారు. ఈ 26 సెకన్ల వీడియోను వేల సార్లు వీక్షించారు. చాలా మంది లైక్ చేశారు. వినియోగదారులు వివిధ రకాల ప్రతిస్పందనలు తెలియజేస్తున్నారు. కొందరు "గ్రామస్తులు ఎవరికీ భయపడరు" అని అన్నారు, మరికొందరు "చిన్న మాస్టర్ ధైర్యానికి ఒక ఉదాహరణగా నిలిచాడు, కానీ ప్రమాదకరమైన క్రీడలలో జాగ్రత్త ఎల్లప్పుడూ అవసరం" అని వ్యాఖ్యానించారు. అదేవిధంగా, మరొక వినియోగదారు "ఇది నిజంగా నిజమైన సాహసోపేతమైనది. పెద్దలు కూడా భయపడినప్పుడు, ఈ పిల్లవాడు పాముతో ఆడుకుంటున్నాడు" అని రాశారు. మరొక వినియోగదారు "ఈ పిల్లవాడు చాలా ధైర్యవంతుడు, కానీ అలా చేయడం కూడా చాలా ప్రమాదకరం" అని రాశారు.

## నమ్మకం భారతదేశానికి అతిపెద్ద ఆస్తి

దీంతో ఒక్కసారిగా "మోదీ, మోదీ" అనే నినాదాలు వేదిక అంతటా ప్రతిధ్వనించాయి. "మలేషియాకు రావడం ద్వారా నేను నా వాగ్దానాన్ని నెరవేర్చుకున్నాను. మలేషియాలో భారతదేశం పట్ల చాలా గౌరవం, ప్రేమ ఉంది. 2026లో నా మొదటి పర్యటన మలేషియా" అని ఆయన అన్నారు. భారతీయ సినిమాలు, తమిళ పాటలు ఇక్కడ బాగా ప్రాచుర్యం పొందాయని ప్రధాని మోదీ గుర్తు చేశారు. ఇటీవల ప్రధాని మోదీ తన మన్ కీ బాత్ ప్రసంగంలో మలేషియా గురించి కూడా ప్రస్తావించారు. మలేషియాలోని 500 పాఠశాలలు భారతీయ భాషలలో బోధిస్తాయి. భారతదేశం - మలేషియా సంస్కృతులు చాలా పురాతనమైనవి. తమిళ సంస్కృతి ప్రపంచవ్యాప్తమని ఆయన అన్నారు. మన ఉపాధ్యక్షుడు డాక్టర్ సిపి రాధాకృష్ణన్, మన విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, మన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వంటి అనేక మంది ప్రముఖ నాయకులు తమిళనాడు నుండి వచ్చారని గర్వంగా చెప్పగలను అని ప్రధాని మోదీ అన్నారు. మలేషియాతో భారతదేశ సంబంధం ఇప్పుడు కొత్త శిఖరాలకు చేరుకుందని ప్రధాని మోదీ అన్నారు. గత సంవత్సరం, మలేషియా ప్రధాన మంత్రి అన్వర్ ఇబ్రహీం న్యూఢిల్లీ సందర్శించినప్పుడు, భారత్ - మలేషియా తమ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని గణనీయంగా బలోపేతం చేసుకున్నాయి. భారతదేశం విజయం మలేషియా విజయం. రెండు దేశాలు ఒకరి విజయాన్ని మరొకరు జరుపుకుంటున్నాయి. భారతదేశంమలేషియా విజయం ఆసియా విజయమని ఆయన అన్నారు. భారతదేశ UPI త్వరలో మలేషియాకు వస్తుందని ప్రధాని మోదీ తెలిపారు. విమానాశ్రయాల నుండి ఆధునిక వందే భారత్ రైళ్ల అభివృద్ధి వరకు గత దశాబ్దంలో భారతదేశం అపూర్వమైన వృద్ధిని సాధించిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. భారతదేశం త్వరలో ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. దీంతో పాటు, ఇది ప్రపంచంలోనే అతిపెద్ద అంతర్‌పర్యావరణ వ్యవస్థను కూడా సృష్టిస్తుంది. ప్రపంచంలోనే అతిపెద్ద డిజిటల్ నెట్‌వర్క్‌గా భారతదేశం మారుతుందని ప్రధాని మోదీ వెల్లడించారు.

ఇటీవలి కాలంలో భారతదేశం యుఎఇ, ఒమన్, న్యూజిలాండ్, యురేషియా, యూరోపియన్ యూనియన్, అమెరికాలతో ప్రధాన వాణిజ్య ఒప్పందాలపై సంతకం చేసిందని ప్రధాని మోదీ అన్నారు. భారతదేశం ప్రపంచంలోనే నమ్మకమైన వాణిజ్య భాగస్వామిగా మారిందని ఆయన అన్నారు. నమ్మకం భారతదేశానికి అతిపెద్ద ఆస్తి. అభివృద్ధి చెందిన భారతదేశాన్ని సృష్టించగలరా లేదా, తమ కలలను సాకారం చేసుకుంటారా లేదా, తమ తీర్మానాలను నెరవేర్చుకోగలరా అని ఆయన భారతీయ సమాజాన్ని అడిగారు. దీనిపై ప్రజలు ఆయనతో ఏకీభవించారు. ఎన్నారైలు మనకు పెద్ద ఆస్తి అని ఆయన అన్నారు. మలేషియాలో కొత్త కాన్సులేట్‌ను ప్రారంభిస్తామని ప్రధాని మోదీ అన్నారు. దీనివల్ల భారతీయ ప్రవాసుల ఇబ్బందులు తొలగిపోతాయని ఆయన తెలిపారు. నేడు భారతదేశం ప్రపంచంలో రెండవ అతిపెద్ద మొబైల్ తయారీ కేంద్రంగా మారిందని ఆయన వెల్లడించారు.

# మంచి అభ్యర్థులను ఎన్నుకుంటే.. దండిగా అభివృద్ధి

- ప్రలోభాలకు లొంగబోమని ఓటర్లతో ప్రతిజ్ఞ
- అవగాహన ర్యాలీలో యాదాద్రి భువనగిరి
- జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**జయభేరి, యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 07:**




మున్సిపాలిటీలు అభివృద్ధి చెందాలంటే వార్డుల కోసం పాటుపడే నాయకులని ఎన్నుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. శనివారం రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో యాదాద్రి భువనగిరి జిల్లాలో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలో డిఆర్డిఓ నాగిరెడ్డి, భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ కమిషనర్ రామలింగం,ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో ఆర్డిఓ కృష్ణారెడ్డి, మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలో అడిషనల్ డి ఆర్డిఓ సురేష్, పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో తహసిల్దార్ శ్రీనివాస్, కమిషనర్ అంజన్ రెడ్డి, చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో ఆర్డీవో శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో స్వీప్ కార్యక్రమాలు చేపట్టారు.

**ఓటర్లతో ప్రతిజ్ఞలు**

ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ముందుగా ఓటర్లతో తమ ఓటును డబ్బుకు, మద్యానికి,ఇతరత్ర ప్రలోభాలకు లొంగకుండా నిజమైన,ఒక మంచి వార్డు మెంబర్ ఎంచుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఓటు హక్కు ప్రజాస్వామ్య పునాది అని,ఓటరుగా నమోదు అయిన ప్రతీ ఒక్కరు ఓటు వేయాలన్నారు. ఓటు హక్కు వినియోగం, అవగాహన ర్యాలీలు చేయడం వలన మార్పు వస్తుందన్నారు. ఇప్పుడు విద్యార్థులు కావొచ్చు..కానీ రాబోయే రోజుల్లో విద్యార్థులందరూ ఓటర్లు అవుతారన్నారు. ఓటర్లు డబ్బులకు,మద్యానికి, గిఫ్ట్ లకి,బిర్యానికి లేక వేరే ఇతర కానుకలు ఇచ్చేవారికి ఓటు వేస్తే ఎన్నికల తర్వాత గెలిచిన అభ్యర్థిని వార్డు అభివృద్ధి పై అడిగే హక్కుని కోల్పోతాం అన్నారు. మీ ఇంట్లో లేదా మీరు కలిసి పని చేసే చోట మంచి నాయకులను ఎంచుకోవడం వలన మన వార్డులు అభివృద్ధి చెందుతుందని చర్చించుకోవాలన్నారు. అభ్యర్థులు ఇచ్చే ప్రలోభాలకు లోబడకుండా ఒక మంచి వ్యక్తిని అందరూ మెచ్చే విధంగా ఎంచుకోవాలన్నారు. ఎవరికి ఓటు వేస్తే మనకి ఉపయోగం ఉంటుందని, అవసరానికి ఎవరైతే అందుబాటులో ఉంటారో, ఎవరు అభివృద్ధి చేస్తారో వారికి ఓటు వేసేలా అందరూ కలసి చర్చించుకోవాలన్నారు. ఒక మంచి నాయకుడిని ఎన్నుకోవడం వలన వార్డుల అభివృద్ధిలో ముందు వుంటాయని తెలిపారు. మీరు మీ వార్డులలో కూడా మా ఓటుని అమ్ముకోము స్వచ్ఛందంగా ఓటుని వినియోగించుకుంటాం అని బోర్డులు ఏర్పాటు చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి కాటబత్తిని స్వప్న-ఆంజనేయులును గెలిపించండి

- బీర్ల ఫౌండేషన్ ఛైర్మన్ బీర్ల అనిత

**జయభేరి, యాదగిరిగుట్ట :**



ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సహకారంతో ప్రభుత్వం నుండి అధిక నిధులు మంజూరు చేపించి 4వ వార్డును ఆదర్శంగా నిలిచేలా అభివృద్ధి చేస్తానని యాదగిరిగుట్ట మున్సిపాలిటీ 4వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి కాటబత్తిని స్వప్న ఆంజనేయులు తెలిపారు. యాదగిరిగుట్ట మున్సిపల్ పరిధిలోని 4వ వార్డులో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి బీర్ల అనిత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడపగడపకు తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాల గురించి ఓటర్లకు వివరించి తనకు ఓటేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రచారంలో నాలుగు వార్డు ప్రజల నుండి విశేష స్పందన వస్తోందన్న ఆయన సీఎం రేవంత్ రెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య చేస్తున్న మంచి పనులే తనను గెలిపిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధి పేరుతో స్థానికుల ఇండ్లు,షాపులు కూలగొట్టిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వకుండా మోసం చేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం అక్కున చేర్చుకుని సమస్యలు పరిష్కరిస్తోందని పేర్కొన్నారు. తనను గెలిపిస్తే సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీ సిస్టం, తాగునీటి సమస్య పరిష్కరించి ప్రజలకు అవసరమయ్యే అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఫిబ్రవరి 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు మొలుగు శ్రీరాములు,జీవన్ రెడ్డి, గుడ్ల వరలక్ష్మి, గుజ్జ బలరాం, సీసా మనోహర్ గౌడ్, వంగపల్లి అరుణ్, సురేష్, బాల్ రెడ్డి, సయ్యద్, విజయ్ తదితరులు ఉన్నారు.

# అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ తారకమంత్రం

- కాంగ్రెస్ నాయకుడు కోన రాజశేఖర్
- చౌదర్ పల్లిలో సింధుజా రెడ్డికి కాంగ్రెస్ నేతల ప్రచారం

**జయభేరి, దేవరకద్ర :**



కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని దేవరకద్ర మండల కాంగ్రెస్ నాయకుడు కోన రాజశేఖర్ అన్నారు. దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ఆదేశానుసారం దేవరకద్ర మున్సిపాలిటీ 1వ వార్డు కౌన్సిలర్ (చౌదర్ పల్లిలో ) శనివారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సింధుజా రెడ్డికి పార్టీ నాయకులతో కలిసి కోన రాజశేఖర్ విస్తృత స్థాయిలో ప్రచారం నిర్వహించారు. 1వ వార్డు కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సింగిరెడ్డి సింధుజా రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ గ్రామంలో విస్తృత స్థాయిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ ప్రచార కార్యక్రమంలో దేవరకద్ర మున్సిపాలిటీ లోని 1 వ వార్డు ఇన్చార్జ్ లు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కోన రాజశేఖర్, జీనుగురాల గ్రామ సర్పంచ్ కుమ్మరి సాయిలు, మాజీ పీఏసీఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి లు పాల్గొని ప్రతి ఇంటిని సందర్శించి ప్రతి ఓటరును కలిసి కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు.ప్రచారం సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉందని, ముఖ్యంగా ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. అలాగే ఎమ్మెల్యే బలపరిచిన అభ్యర్థి సింధుజా రెడ్డి గెలిపిస్తే అభివృద్ధి పనులు వేగంగా జరుగుతాయని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేశారు. అంతేకాకుండా గ్రామ ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి... "ఈసారి మా గ్రామ అభివృద్ధి కోసం సింధుజా రెడ్డి కి అవకాశం ఇస్తాము.. మేము ఖచ్చితంగా బ్రహ్మాండమైన మెజారిటీతో గెలిపిస్తాము" అని ఉత్సాహంగా ప్రకటించారని వారు తెలిపారు. ఇటీవల చౌదర్ పల్లి గ్రామానికి వచ్చిన సందర్భంగా ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ... "మీ గ్రామ అభివృద్ధికి ఎన్ని నిధులు కావాలన్నా మంజూరు చేయడానికి నేను సిద్ధంగా ఉన్నాను. నేను బలపరిచిన అభ్యర్థి సింధుజా రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి నాకు అప్పగిస్తే, మీ గ్రామాన్ని అభివృద్ధి చేయడం నా బాధ్యతగా తీసుకుంటాను" అని హామీ ఇచ్చిన విషయాన్ని నాయకులు గుర్తు చేశారు. గ్రామ ప్రజల నుంచి లభిస్తున్న ఈ విశేష స్పందన కాంగ్రెస్ పార్టీ విజయానికి సంకేతమని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీశైలంకు భక్తుల పాదయాత్ర ప్రారంభం

- ప్రధాన అర్చకుడు హరిశంకర శర్మ ఆధ్వర్యంలో మహా పాదయాత్ర

**జయభేరి, దేవరకద్ర :**



మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలోని శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి దేవస్థానం ప్రధాన అర్చకుడు హరిశంకర శర్మ ఆధ్వర్యంలో శనివారం శ్రీశైలం మహా పాదయాత్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు. కర్నూలు జిల్లా ఆత్మకూరు నియోజకవర్గం వెంకటాపురం నుంచి ఈ యాత్రను ప్రారంభించారు.

ఈ యాత్రకు మేము సైతం అంటూ దేవరకద్ర కు చెందిన ఆర్యవైశ్యులు జిల్లా ఆర్య వైశ్య యువజన సంఘం అధ్యక్షుడు దోమ హరికాంత్, కల్వల పాలమూరు ఆంజనేయులు, కొక్కల హరిబాబు కూడా ఈ పాదయాత్రలో భాగస్వాములయ్యారు. వీరి యాత్ర దిగ్విజయం కావాలని దేవరకద్ర కు చెందిన భక్తులు కోరుతున్నారు.



# మేడ్చల్ నియోజకవర్గానికి చేసింది ఏమి లేదు

- కాంగ్రెస్, బిఆర్ఎస్ నేతలు ప్రజా సమస్యలను గాలికి వదిలేశారు.. కొరివి కృష్ణ ముదిరాజ్

**జయభేరి, శామీర్ పేట్, ఫిబ్రవరి 7 :**

మేడ్చల్ ఎమ్మెల్యే గా మల్లారెడ్డి నియోజకవర్గానికి చేసింది ఏమి లేదని అలియాబాద్ మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు కొరివి కృష్ణ ముదిరాజ్ ఆరోపించారు. నియోజకవర్గంలో ఎక్కడి సమస్యలు అక్కడే తిష్ట వేసుకుని ఉన్నాయని, నియోజకవర్గంలోని యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో విఫలమయ్యారని ఆరోపించారు. ఎమ్మెల్యే కు చిత్తశుద్ధి ఉంటే స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. బిఆర్ ఎస్, కాంగ్రెస్ పార్టీ నేతలు విలువలు మరచి ప్రవర్తిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎంపీ అయిన ఈటెల రాజేందర్ ప్రజా సమస్యలే ప్రధాన ఎజెండాగా పనిచేస్తున్నారని, విద్యార్థులకు వ్యక్తిగతంగా ఫీజుల సహాయం చేస్తూ వారి అవసరాలు తీరుస్తున్నారని తెలిపారు. ప్రజా సమస్యలను పక్కదారి పట్టించడం కోసమే కాంగ్రెస్, బిఆర్ఎస్ తోడుదొంగల్ల వ్యవహరిస్తున్నారని ఆయన మండిపడ్డారు.

# నేడు దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ పర్యటన



**జయభేరి, దేవరకద్ర ;**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం లో మున్సిపాలిటీకి సంబంధించి ఆదివారం దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) జిఎంఆర్ ఆయా గ్రామాలలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఉదయం 8 గంటలకు దేవరకద్ర మునిసిపాలిటీలో ఎమ్మెల్యే జీఎంఆర్ మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారం చేయనున్నారు. అనంతరం దేవరకద్ర పట్టణంలోని పలు వార్డులలో కూడా ఎమ్మెల్యే జిఎంఆర్ ఎన్నికల ప్రచారం చేయనున్నారు. కావున ఈ కార్యక్రమానికి దేవరకద్ర కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరు కావాలని దేవరకద్ర మండల పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ గోవర్ధన్ నాయి కోరారు.



# పట్టణ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం

- కాంగ్రెస్ విధానాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్న బిజెపి అభ్యర్థి వంగరి ఉదయ్ కుమార్

**శామీర్ పేట్, ఫిబ్రవరి 7 :**

అలియాబాద్ మున్సిపల్ పోరులో కమలం పార్టీ ప్రచారంలో ముందుంది. పార్టీ బలపరిచిన అభ్యర్థి అయిన వంగరి ఉదయ్ కుమార్ 18వ వార్డు నుంచి పోటీ చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి తనను ఈ ఎన్నికల్లో గెలిపించి వార్డు మెంబర్ గా అవకాశం ఇవ్వాలని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ బిఆర్ ఎస్ పాలనలో అభివృద్ధి పడకేసిందనీ, కేంద్రం విడుదల చేస్తున్న నిధులతోనే పాలన సాగుతుందని స్పష్టం చేశారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో తనను గెలిపిస్తే వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన వెల్లడించారు.

# తాళ్ళ స్వప్న రాంప్రసాద్ గౌడ్ గెలుపు అభివృద్ధికి మలుపు

- అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ఓటర్లకు విజ్ఞప్తి



**జయభేరి, శామీర్ పేట్, ఫిబ్రవరి 7 :**

మున్సిపల్ ఎన్నికల ప్రచారం పలు చోట్లలో హోరెత్తుతోంది. ఇక అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని లాల్ గడి మలక్ పేట్ గ్రామం లోని 15వ వార్డు నుంచి పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తాళ్ళ స్వప్న రాంప్రసాద్ గౌడ్ తనదైన శైలిలో ప్రచారం చేస్తూ ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. వార్డు లోని ప్రతి ఇంటింటికీ వెళ్లి తనకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. గత 2 ఏళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రజా సంక్షేమం కోసం పాటు పడుతుందని తెలిపారు. మున్సిపాలిటీల అభివృద్ధికి నోచుకోవాలంటే కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని వారు ఓటర్లను కోరారు.

# పోరులో దూసుకెళ్తున్న కారు

- అలియాబాద్ మున్సిపాలిటీ లోని 9వ వార్డులో బిఆర్ ఎస్ ఇంటింటి ప్రచారం
- అభివృద్ధి, సంక్షేమం బిఆర్ ఎస్ తోనే సాధ్యం - మల్కాజ్ గిరి మాజీ కార్పొరేటర్ నిరుగొండ జగదీష్ గౌడ్



**జయభేరి, శామీర్ పేట్, ఫిబ్రవరి 7 :**

మున్సిపల్ పోరు ప్రచారంలో కారు జెడ్ స్పీడ్ తో దూసుకెళ్తుంది. ఇక అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి యమున శ్యామ్ కు మద్దతుగా మల్కాజ్ గిరి మాజీ కార్పొరేటర్ నిరుగొండ జగదీష్ గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ నేతలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం గతంలో బిఆర్ ఎస్ ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు కేవలం కేసీఆర్ ప్రభుత్వంలోనే అందాయని వారు పేర్కొన్నారు. మున్సిపాలిటీల అభివృద్ధి కేవలం బిఆర్ ఎస్ తోనే సాధ్యమని, ఈ ఎన్నికల్లో బిఆర్ ఎస్ బలపర్చిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని వారు ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు డోలి రమేష్, తుపాకుల జనార్ధన్, శ్రీధర్ గౌడ్, కోటేశ్వర్, రాజ్ కుమార్, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ పదో వార్డును అభివృద్ధి చేస్తా

- ప్రతి ఇంటింటికి తిరిగి సమస్యలు తెలుసుకున్న గుండ్లపల్లి వాణి- భరత్ గౌడ్



**జయభేరి, యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 07 :**

యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పదవ వార్డును అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతానని ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తానని, పదో వార్డులో ఏకగ్రీవంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి గుండ్లపల్లి వాణిభరత్ గౌడ్ ప్రజలకు హామీ ఇచ్చారు. శనివారం పదో వార్డులో పాదయాత్ర చేశారు. ప్రతి ఇంటింటికి వెళ్లి పలకరిస్తూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కొందరు వార్డును అభివృద్ధి పరచాలని కోరగా... మరికొందరు తమకు రేషన్ కార్డు ఇప్పించాలని కోరారు. ఇందిరమ్మ ఇల్లు,పెన్షన్లు మంజూరు చేయించాలని.. విజ్ఞప్తి చేశారు. పదో కౌన్సిలర్ గా ఆశీర్వదించిన ప్రజలకు గానీ గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్ కృతజ్ఞతలు,ధన్యవాదాలు తెలువగా.. హర్షం వ్యక్తం చేస్తూ ప్రజల శుభాకాంక్షలతో వారి కృతజ్ఞతాపూర్వక పర్యటన సంతోషాలతో కొనసాగింది. వారి వెంట సుడుగు జీవన్ రెడ్డి, వంగపల్లి అరుణ్ కుమార్, సుడుగు వెంకట్ రెడ్డి, వంశీ, ప్రశాంత్, తిరుపతి, సింహాద్రి, చందు తదితరులు పాల్గొన్నారు.



## అలియాబాద్ గడ్డ పై గులాబీ జెండా ఎగురడమే లక్షం

- వార్డు అభ్యర్థులతో సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డి
- ఎన్నికల్లో అత్యధిక స్థానాలను గెలవాలని దిశా నిర్దేశం

జయభేరి, శామీర్ పేట్, ఫిబ్రవరి 7 :

మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తుండటంతో పార్టీల అభ్యర్థులు వ్యూహ ప్రతి వ్యూహాలకు పదును పెడుతున్నారు. ఈ నేపథ్యంలో అలియాబాద్ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా పార్టీ ఎన్నికల ఇంచార్జ్, మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలను ప్రతి కార్యకర్త ఒక సవాల్ గా తీసుకుని గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపు ఇచ్చారు. ప్రతి వార్డులో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ప్రజా సమస్యలే ప్రధాన అజెండాగా తీసుకుని గతంలో బిఆర్ ఎస్ పార్టీ చేపట్టిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో 1,2,3,4,13 వ వార్డు అభ్యర్థులు ఐపావతి వెంకటేష్, చెర్ల లావణ్య, దాసరి రవి, జీడిపల్లి కవిత, ఎండి యూసఫ్, కార్యకర్తలు వంగ వెంకట్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ లో చేరికలు

- వరుస చేరికలతో షాక్ లో కాంగ్రెస్



జయభేరి, పరకాల, ఫిబ్రవరి 07:

పరకాల మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు కొక్కుల రాజేష్, భాగతి ప్రితం లు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ (భారత రాష్ట్ర సమితి) లో చేరారు. పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో వీరు అధికారికంగా బీఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.

## కారు గుర్తుకు ఓటెయ్యండి.. బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించండి

- ఇంటింటి ప్రచారంలో చల్లా జ్యోతి



జయభేరి, పరకాల ఫిబ్రవరి 07:

పరకాల మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ 17వ, 18వ వార్డుల అభ్యర్థులు రేగురి కరుణ విజయపాల్ రెడ్డి, శనిగరం రజనీ నవీన్ ల గెలుపును కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సతీమణి చల్లా జ్యోతి, పాల్గొని స్థానిక ప్రజలను కలిశారు. బీఆర్ఎస్ పాలనలో పరకాల పట్టణంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. పట్టణ భవిష్యత్తు, మౌలిక వసతుల అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమని పేర్కొన్న ఆమె, మున్సిపాలిటీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆశీర్వదించి గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తా

- 17 వ వార్డు అభ్యర్థి, దుబాసి లావణ్య కృష్ణ ప్రసాద్
- మీ ఇంటి బిడ్డగా సేవ చేస్తా



జయభేరి, పరకాల, ఫిబ్రవరి 07:

పరకాల మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా 17వ వార్డు బీ జే పి అభ్యర్థి దుబాసి లావణ్య శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటి ముంగిట బొట్టు పెడుతూ, "అమ్మ నన్ను ఆశీర్వదించి గెలిపించండి మీకు అభివృద్ధి చేసి చూపిస్తా. మీ ఇంటి ఆడబిడ్డగా సేవ చేస్తా" అంటూ ఓటర్లను హృదయపూర్వకంగా అభ్యర్థించారు. 17వ వార్డులో చేపట్టిన ప్రచారానికి ఓటర్ల నుంచి విశేష స్పందన లభించింది. "ఎప్పటి నుంచో మమ్మల్ని కలుస్తూ మా సమస్యలను తెలుసుకుంటున్నావు...నీకే మా ఓటు" అంటూ పలువురు ఓటర్లు ఆమెకు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా దుబాసి లావణ్య మాట్లాడుతూ, మోడీ న్యాయకత్వంలో, ఖాళీ ప్రసాద్ ఆశీస్సులతో ప్రజల ముందుకు వచ్చానని, తనను ఆశీర్వదిస్తే 17వ వార్డు అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని హామీ ఇచ్చారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, మీ ఇంటి బిడ్డగా సేవ చేస్తానని తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో బీ జే పి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచారాన్ని ఉత్సాహంగా కొనసాగించారు.

# కాంగ్రెస్ కు కర్రుకాల్చి వాత పెట్టాలే..

- బిఆర్ఎస్ పాలను, కాంగ్రెస్ పాలనకు నక్కకు నాగలోకానికి తేడా ఉంది.
- రెండున్నర ఏళ్లలో కాంగ్రెస్ ఏ ఒక్క శాశ్వత పని చేసింది?
- దేశాన్ని,రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన పార్టీ కాంగ్రెస్.
- ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి, మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి.



జయభేరి, పరకాల, ఫిబ్రవరి 07:

మున్సిపల్ ఎన్నికల్లో ఓట్ల కోసం మీ ఇంటి ముందుకు వచ్చే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు కర్రు కాల్చి వాత పెట్టాలని ఎమ్మెల్సీ, తెలంగాణ తొలి శాసనసభాపతి సిరికొండ మధుసూదన చారి,మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శనివారం పరకాలలోని లలిత కన్వెన్షన్ హాల్లో మీడియాతో మాట్లాడారు. సిరికొండ మధుసూదన చారి మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి అమలకు వీలుగాని హామీలను ఇచ్చి గద్దెనెక్కారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండున్నర ఇళ్లలో పరకాలలో ఏ ఒక్క సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాలో ప్రజలకు తెలపాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముందు పరకాల అంటే సమస్యలకు కేంద్రంగా ఉండేదని, అగమ్య గోచర పరిస్థితుల్లో రాష్ట్ర పగ్గాలను చేపట్టిన సీఎం కేసీఆర్ చొరవతో అప్పటి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరకాల పట్టణ రూపరేఖలు మార్చారు. స్వరాష్ట్రంలో పరకాలకు అధునాతన రోడ్లు, సెంట్రల్ లైటింగ్, వంద పడకల ఆసుపత్రి, డిగ్రీ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాల తోపాటు ప్రజల మౌలిక సమస్యలను పరిష్కరించడం జరిగింది. అధికారంలో ఉన్న పార్టీలు ప్రతిపక్షంలోకి రావడం, ప్రతిపక్షంలో ఉన్న పార్టీలు అధికారంలోకి రావడం ప్రజాస్వామ్యంలో సహజమని దీనిని గుర్తెరిగి కాంగ్రెస్ ఇప్పటికైనా ప్రజా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వాని కంటే మంచి పనులు చేస్తేనే ప్రజలు ఆదరిస్తారని అలాంటి పని పరకాలలో ఏ ఒక్కటి జరగలేదని చెప్పారు. అభివృద్ధికి కొలమానంగా స్థానిక శాసనసభ్యుడు పనితీరు ఉంటుందని గత ప్రభుత్వంలో మంజూరు చేసిన పనుల శిలాఫలకాలను మారిస్తే కాదని సూచించారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పాలనకు నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని చెప్పారు. కెసిఆర్ పాలనపై కాంగ్రెస్ అపోహలు, దుష్ప్రచారాలు చేసి ప్రజలను మాయ చేసి గద్దెనెక్కిందని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో అసమర్థ పాలన కొనసాగుతుందని ఇది ప్రభుత్వానికి తెలవాలంటే ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రజల పట్ల నిజమైన అభివృద్ధిని కాంక్షించే పరిస్థితిలో కాంగ్రెస్ లేదని ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డిని మించిన మోసగాడు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అని అన్నారు. రేవంత్ రెడ్డికి బుద్ధి రావాలంటే ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ నెల 9న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ పరకాలకు వస్తున్నాడని చెప్పారు. బస్టాండ్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం ప్రజల ఉద్దేశించి ప్రసంగిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. రెండున్నర సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో సీఎం రేవంత్ రెడ్డి పరకాలకు ఒక్క రూపాయి ఇచ్చిందా ఇక్కడి ఎమ్మెల్యే పరకాలకు చెప్పాలని డిమాండ్ చేశారు. ఏ వార్డుకు వెళ్లిన బిఆర్ఎస్ నే ఆదరిస్తామని ప్రజలే చెబుతున్నారని, కెసిఆర్ అందించిన ఫలాలే నేటికీ ప్రజల ఇళ్లలో ఉన్నాయని చెప్పారు. కాంగ్రెస్ పరిపాలన అంటేనే చేతకానిదని ప్రజలకు అర్థమైందని, ఇప్పుడు వారే తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. 13న మున్సిపల్ ఎన్నికల రిజల్ట్స్ తో కాంగ్రెస్ వాళ్లకు సిగ్గొస్తుందన్నారు. అమలు గాని హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ గద్దెనెక్కిందని, ఇప్పటికీ బిఆర్ఎస్ హయాంలో సాంక్షన్ అయిన పనులనే ఇక్కడి ఎమ్మెల్యే శిలాఫలకాలు మార్చి తాను తెచ్చానని ప్రగల్భాలు పలుకుతున్నాడని అన్నారు.



## ఓటమి భయంతోనే కాంగ్రెస్ నాయకుల దాడి

- మాజీ కౌన్సిలర్ తుడుం గణేష్

జయభేరి, మేడ్చల్ :

అలియాబాద్ మున్సిపల్ పరిధిలోని లాల్ గడి మలక్ పేట్ లో కాంగ్రెస్ గుండాలు బిఆర్ఎస్ పార్టీ నాయకులపై, ఉద్యమకారులపై చేసిన దాడిని మేడ్చల్ మున్సిపల్ 4వ వార్డ్ మాజీ కౌన్సిలర్ తుడుం గణేష్ తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో శాంతి భద్రతలు మంటలో కలిసిపోయాయని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం శ్రమించిన, ఉద్యమకారులపై దాడి చేయడం సిగ్గుచేటు అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రశాంతంగా ఎన్నికల ప్రచారం చేస్తున్న బిఆర్ఎస్ నాయులపై కాంగ్రెస్ పార్టీ నాయకులు రౌడీ షీటర్లను పెట్టీ దాడులు చేయించడం ఏంటని ప్రశ్నించారు. కాంగ్రెస్ గుండాలకు మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని, మూడు మున్సిపాలిటీలలో బిఆర్ఎస్ జెండా ఎగరవేయడం ఖాయమని గణేష్ ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఓడిపోతుందని అక్కసుతోటే ఇలాంటి దుర్ఘటనలకు పాల్పడుతున్నారన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల బహుకరణ




జయభేరి, తుర్కపల్లి, ఫిబ్రవరి 07 :

తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు గ్రామ 5వ వార్డు సభ్యుడు నజీర్ సహకారంతో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సర్పంచ్ సోమల వెంకటేష్, ఉపసర్పంచ్ పల్లె నరేష్ గౌడ్ లు విద్యార్థులకు ప్యాడులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు బాగా కష్టపడి చదివి పరీక్షల్లో మంచి మార్కులు సాధించి మండలం, జిల్లాలో పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠశాలకు ఏ అవసరం ఉన్న గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు అన్ని విధాలుగా సహకరిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మన్యంకొండలో ఘనంగా వెంకటేశ్వర స్వామి తిరుచ్చి సేవ

- సాంప్రదాయ రీతిలో స్వామివారి ఊరేగింపు
- అలంకరణలో దర్శనమిచ్చిన స్వామి వారు



జయభేరి, దేవరకద్ర :

మహబూబ్ నగర్ జిల్లా లోని ప్రధాన దేవాలయమైన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చి సేవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి శనివారం రాత్రి ఈ సేవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ పవిత్ర పూజా కార్యక్రమాన్ని సాంప్రదాయ రీతిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శోభాయమానంగా అలంకరించిన పల్లకిలో స్వామివారిని గర్భగుడి నుండి దేవస్థానం నందు ఉన్న మండపం వరకు ఊరేగింపుగా తీసుకువచ్చారు. అనంతరం అక్కడ దేవస్థానం చైర్మన్, వంశపారంపర్య ధర్మకర్త అళహరి మధుసూదన్ కుమార్, అళహరి రామకృష్ణ ఆధ్వర్యంలో పలు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అశేష జనావళి తిలకిస్తుండగా ఈ పవిత్ర పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వివిధ పూజా కార్యక్రమాలను కూడా నిర్వహించారు. అనంతరం స్వామి వారిని పల్లకిలో గర్భగుడిలోకి తీసుకెళ్లి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. స్వామివారిని రకరకాల ఆభరణాలు, పూలతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. దీంతో స్వామివారు అలంకరణలో భక్తకోటికి దర్శనం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్, వంశపారంపర్య ధర్మకర్త అళహరి మధుసూదన్ కుమార్, అళహరి రామకృష్ణ, ప్రధాన పూజారులు రాజేష్, నరసింహయ్య, ఈఓ శ్రీనివాసరాజు, పర్యవేక్షకుడు నిత్యానంద చారి లతోపాటు దేవస్థానం పాలకమండలి సభ్యులు, పూజారులు, సిబ్బంది, వివిధ ప్రాంతాల నుండి తరలి వచ్చిన భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు



జయభేరి, దేవరకొండ :

కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చింది. రెండేళ్లలో పైసా పని చెయ్యని దద్దమ్మ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి మున్సిపల్ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలి. దేవరకొండ మున్సిపాలిటీ 18వ వార్డుకు చెందిన 50మంది, దేవరకొండ మండలం కాసారం గ్రామ మాజీ ఉప సర్పంచ్ ముదిగొండ సంజీవ బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు, ఈ సందర్భంగా ఆయన వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చింది అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. దేవరకొండ మున్సిపాలిటీ 18వ వార్డుకు చెందిన 50మంది, దేవరకొండ మండలం గ్రామ కాసారం మాజీ ఉప సర్పంచ్ ముదిగొండ సంజీవ బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేండ్లలో కెసిఆర్ గారు చేసిన అభివృధి సంక్షేమాన్ని చూసే ప్రజలంతా మళ్ళీ కేసీఆర్ పాలన కోరుకుంటున్నారు అని ఆయన అన్నారు.రెండేళ్లలో పైసా పని చెయ్యని దద్దమ్మ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి మున్సిపల్ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలి అని ఆయన అన్నారు.బిఆర్ఎస్ హయంలో కేసీఆర్ నాయకత్వంలోనే దేవరకొండ అభివృద్ధి జరిగింది అని ఆయన తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వంలో నేను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో 100కోట్లతో మున్సిపాలిటీలో అనేక పనులు చేపట్టాం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కేతావత్ బిల్యా నాయక్, నేనావత్ కిషన్ నాయక్, వడత్య రమేష్,గాజుల ఆంజనేయులు, కౌన్సిలర్ అభ్యర్థి విరమోని అంజి గౌడ్, మురారి, చంద్రమౌళి, లక్ష్మణ్, ఇద్దరమూలు, పాషా, లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

## నీటి సమస్య రాకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటాం



జయభేరి, తుర్కపల్లి, ఫిబ్రవరి 07 :

గ్రామంలో నీటి సమస్య రాకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామని గ్రామ సర్పంచ్ జేరిపోతుల కరుణాకర్ అన్నారు. శనివారం తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలోని గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో నీటి సమస్య పరిష్కారానికి రెండు చిన్న ట్యాంకులను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఒక కుటుంబానికి రెండు నల్లా కనెక్షన్లు ఉంటే ఒకటి తొలగించడం జరుగుతుందని అన్నారు. పరిశుభ్రత ప్రణాళిక ప్రకారం చేయాలని, గ్రామ అభివృద్ధికి అధికారులు సహకరించాలని కోరారు. ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించే విధంగా కృషి చేస్తామని అన్నారు. గ్రామంలో విద్యుత్ సమస్య లేకుండా చూస్తామని అన్నారు. గ్రామ దేవతల దేవాలయాలకు పర్మినెంట్ గా విద్యుత్ సౌకర్యాన్ని కల్పిస్తామని, మహిళా సంఘ భవన నిర్మాణం చేపడతామని పలు తీర్మానాలు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జిట్ట బాలకృష్ణ, పంచాయతీ కార్యదర్శి బొల్లారం నరసింహ, వార్డు సభ్యులు బాల హరీష్, నల్లరాజు, గుంటి రాజు, ధ్యాన బోయిన నవీన్, కారోబర్ ఎరుకల స్వామి గౌడ్, గ్రామ మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామస్థాయి అధికారులు, మహిళలు, యువతీ యువకులు పాల్గొన్నారు.

# అభివృద్ధి బీఆర్ఎస్ తోనే సాధ్యం

- బండ మాదారంలో ప్రచారం చేసిన మెట్టు శ్రీకాంత్ రెడ్డి

**జయభేరి, మేడ్చల్ :**

అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని మేడ్చల్ సీనియర్ నాయకుడు మెట్టు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ఎల్లంపేట్ మున్సిపాలిటీ పరిధి 19వ వార్డు బాండమాదారం గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి జక్కుల సరితా కుమార్ ముదిరాజ్ కు మద్దతుగా ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ముమ్మర ప్రచారం నిర్వహించారు. అనంతరం మెట్టు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం బిఆర్ఎస్ పార్టీతోనే జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల గారడి మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని సూచించారు. ఎన్నిక ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఉచిత హామీల ఒక్కటి కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదన్నారు. మేడ్చల్ ఎమ్మెల్యే మాజీమంత్రి మల్లారెడ్డి సహకారంతో మున్సిపాలిటీ అభివృద్ధికి సాధ్యమని హామీ ఇచ్చారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పదేళ్ల పాలనలో ప్రతి పేదవాడి ఇంటికి సంక్షేమ పథకాలు చేరాయని గుర్తు చేశారు. ప్రత్యేక రాష్ట్రంలో ఇంటింటికి మంచినీరు, రైతులకు రుణమాఫీ, రైతుబంధు, రైతుభీమా, వృద్ధులకు, వికలాంగులుగా, వితంతువులకు రూ.2 వేల పింఛన్, కులవృత్తులకు ఉచిత విద్యుత్, చేపల పంపిణీ, సీఎం సహాయ నిధి, కళ్యాణాలక్ష్మి వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత కేసీఆర్ పాలనలో అమలు చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ నాయకుల ప్రచారాలలో వాస్తవాలను గమనించి ప్రజలు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో అభివృద్ధికి కృషి చేసే బిఆర్ఎస్ నాయకులకు మద్దతుగా ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని శ్రీకాంత్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు

**జయభేరి, తుర్కపల్లి, ఫిబ్రవరి 07 :**

తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలో కొలువై ఉన్న శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి జాతర, శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 8 నుండి 11 వ తారీకు వరకు నిర్వహిస్తున్నట్లు దేవస్థాన కమిటీ చైర్మన్ గుండెబోయిన సాయి యాదవ్ తెలిపారు. 8 వ తేదీన గణపతి పూజ, గంగపూజ, బియ్యం సుంకు, భద్రకాళి పూజ, 9వ తేదీన ఒగ్గు కథ, దిష్టికుంభం, స్వామివారి కళ్యాణం, సూర్యుని ఎదుర్కోలు, బలిహారం, అగ్నిగుండం తొక్కుట, ఎల్లమ్మకు పుట్ట కమ్ముట, బండ్ల బోనాలు, పుట్ట బంగారం తెచ్చుట, మల్లన్న స్వామి చరిత్ర భాగవతం, అన్నదాన కార్యక్రమం. 10వ తేదీన శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణం, బోనాలు, ఆర్కెస్ట్రా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు, ఫిబ్రవరి 15న మహాశివరాత్రి ప్రత్యేక పూజలు, ఫిబ్రవరి 16న స్వామివారి పల్లకి సేవ నిర్వహిస్తున్నట్లు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.



# జోరుగా బిజెపి ప్రచారం

- షాద్ నగర్ మున్సిపల్ ఎన్నికల్లో 21 వ వార్డు బిజెపి అభ్యర్థి క్యామ లక్ష్మీ ప్రసన్న మహేష్ జోరుగా ప్రచారం..
- మంచి కోసం మార్పు కోసం ప్రజా సంక్షేమం కోసం...
- ప్రజల ఆశీర్వాదమే మాకు శిరోధార్యం...
- బిజెపి 21వ వార్డు అభ్యర్థి క్యామ లక్ష్మీ ప్రసన్న మహేష్..

**జయభేరి, షాద్ నగర్, ఫిబ్రవరి 07 :**

షాద్ నగర్ లో జోరుగా బిజెపి 21 వ వార్డు అభ్యర్థి క్యామ లక్ష్మీ ప్రసన్న మహేష్ ప్రచారం. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో గెలుపే లక్ష్యంగా బీజేపీ ముఖ్య నాయకులు ,కార్యకర్తలతో కలిసి శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా క్యామ లక్ష్మి ప్రసన్న మహేష్ మాట్లాడుతూ... ఇదివరకు టిఆర్ఎస్ పార్టీకి అవకాశం ఇచ్చారని వార్డులో ఎన్నో సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టు పరిస్థితి కనిపిస్తుందని అన్నారు. భారతీయ జనతా పార్టీ దేశంలో గొప్ప అభివృద్ధిని పనులు చేస్తుందని, దాన్ని ఆదర్శంగా తీసుకొని తాము కూడా వార్డులో ఉన్నటువంటి అన్ని సమస్యలను ప్రజలు అవకాశం ఇచ్చి తమను గెలిపిస్తే వార్డు రూపురేఖలు మార్చి చూపిస్తామని అన్నారు. మంచి నీరు, డ్రైనేజీ వంటి కాలనీ సమస్యలు బాగుచేస్తామన్నారు. పాలమూరు ఎంపీ డీకే అరుణమ్మ సహాయ సహకారాలతో, అదేవిధంగా బిజెపి ముఖ్య నాయకులతో 21వ వార్డుకు సంబంధించిన అభివృద్ధి పనులకు నిధులు సేకరించి అభివృద్ధి వైపుకు ముందడుగు వేస్తామని బిజెపి పార్టీకి ఓటు వేసి ప్రజలు అభివృద్ధిలో భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# ఆశీర్వదించి గెలిపిస్తే అభివృద్ధికి తోడ్పడతా

- 2వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రావణి మహేష్ ప్రచారం

**జయభేరి, మేడ్చల్ :**

మూడు చింతలపల్లి మున్సిపల్ ఎన్నికల్లో 2వ వార్డు నారాయణపూర్, పోతారం ప్రజలు నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే ఐదు ఏళ్ళు ప్రజా సేవ చేసి వార్డు అభివృద్ధికి బాటలు వేస్తానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రత్నాల శ్రావణి మహేష్ తెలిపారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నారాయణపూర్, పోతారం గ్రామాల్లో ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా 2వ వార్డు అభ్యర్థి శ్రావణి మహేష్ మాట్లాడుతూ..ప్రతిఒక్కరిని కలుస్తూ కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను వివరిస్తూ తను గెలిస్తే చేసే అభివృద్ధిని ఓటర్లకు వివరిస్తూ హస్తం గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇల్లు, ఉచిత విద్యుత్, రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ వంటి పథకాలను అమలు చేస్తుందని ఓటర్లకు వివరించారు.
తాను వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. బిఆర్ఎస్, బీజేపీ పార్టీలతో అభివృద్ధి శూన్యం అన్నారు.



# సిద్ధి వినాయకుడి దర్శనంలో టీమిండియా

**జయభేరి, ముంబై ఫిబ్రవరి7 :**

ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచకప్ టైటిల్‌ను నిలబెట్టుకునేందుకు సిద్ధమవుతున్న టీమిండియా, శుభారంభం కోసం దైవాన్ని ప్రార్థించింది. భారత క్రికెటర్లు కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి, మరికొందరు సహాయక సిబ్బందితో కలిసి ముంబైలోని ప్రఖ్యాత శ్రీ సిద్ధివినాయక గణపతి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు.టోర్నమెంట్‌లో విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ వారు గణనాథుడి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ రోజు యూఎస్ఏతో జరగనున్న తమ తొలి మ్యాచ్‌కు ముందు వారు ఈ ఆలయ దర్శనం చేసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. పెద్ద టోర్నీలకు ముందు దైవ దర్శనం చేసుకోవడం భారత క్రికెటర్లకు ఎప్పటినుంచో వస్తున్న సంప్రదాయం.టీమిండియా స్పిన్ దళంలో కీలకమైన కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి ఆలయంలో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కీలకమైన మ్యాచ్‌లకు ముందు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత కోసం వారు దైవాన్ని ఆశ్రయించారు. సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలోని భారత జట్టు, ఈ ప్రార్థనలు తమకు సానుకూల ఫలితాలు ఇస్తాయని ఆశిస్తోంది. టైటిల్ నిలబెట్టుకునే ప్రయాణంలో యూఎస్ఏపై విజయంతో శుభారంభం చేయాలని పట్టుదలగా ఉంది.



# ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సిపారసుతో ఎల్.ఓ.సి అందచేత

- చౌదరిగూడ మండల కేంద్రంలో లబ్ధిదారునికి చెక్కు అందచేత

**జయభేరి, షాద్ నగర్, ఫిబ్రవరి 07 :**

రంగారెడ్డి జిల్లా జిల్లేడు చౌదరి గూడెం మండల కేంద్రంలో లింగాలి శ్రీనివాస్ అత్యవసర వైద్య సహాయార్థం ఉమ్మడి మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సిపారసుతో మంజురైనా 1,30,000 విలువగల ఎల్.ఓ.సి ని చౌదరిగూడ మండల కేంద్రంలో లబ్దిదారునికి బీఆర్ఎస్ నాయకులు మీదిగడ్డ బాబు రావు,మాజీ సర్పంచ్ పల్లె రాజు,మీది గడ్డ నవీన్ పటేల్,దోమ ప్రభాస్,పల్లె రవీందర్,చిట్యాల మహేష్ మీదిగడ్డ రాము,దోమ,నితిన్ తదితరులు అందచేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ... ప్రజల సంక్షేమం కోసం ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి నిరంతరం పోరాడుతాడని ప్రజలకు అత్యవసర పరిస్థితిలో ఆయన ఎప్పుడూ ముందంజలో ఉంటారని అన్నారు. ఆయన దృష్టికి వచ్చిన ప్రజల ఎటువంటి సమస్యలనైనా ఆయన వెంటనే స్పందించి ప్రజలకు అండగా ఉంటారని అన్నారు.

# ఓటర్స్ గాజు గ్లాసుకే నిర్ణయం తీసుకున్న ఓటర్స్



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ పట్టణం 16వ వార్డు జనసేన పార్టీ బలపరిచిన అభ్యర్థి కోర్ర చందు నాయక్ ప్రచారం నిర్వహించడం జరిగింది. 16 వార్డులో గాజు గ్లాసుకి ఓటు వేసి గెలిపించుకుంటామని అన్నారు. చందు నాయక్ మాట్లాడుతూ దేవరకొండలో జనసేన పార్టీ బలపడుతున్న విషయం తెలుసుకొని వివిధ పార్టీలు జనసేన పార్టీపై వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నారని అన్నారు ఎన్ని విషం చిమ్మిన ప్రజలు రాజకీయ నాయకులు కంటే తెలివిగలవారు వారికి తెలుసు ఎవరికి ఓటు వేస్తే న్యాయం జరుగుతుందని ఓటర్లు ఆల్రెడీ నిర్ణయించుకున్నారు మీరు ఓటర్లకు ఎన్ని మద్య పెట్టిన అబద్ధాలాడిన రాబోయే రోజులు జనసేన పార్టీ దేవరకొండ ఖిల్లా పై రేపరెపలాడబోతుందని అన్నారు 16 వార్డు ఓటర్లందరికి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి పండగ సందర్భంగా జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు

**జయభేరి, పరవాడ:**

మండల కేంద్రం అయ్యిన పరవాడ గ్రామంలో ఫిబ్రవరి 24 మంగళవారం జరగబోయే పైడిమాంబ అమ్మవారి పండగ సందర్భంగా గ్రామ పంచాయతి,గ్రామ యువకుల సహాయ సహకారంతో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ను ఫిబ్రవరి 8 తేదీ ఆదివారం నుంచి నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా పోటీ నిర్వాహకులు మాట్లాడుతూ ఈ క్రికెట్ పోటీలో పాల్గొనే జట్లు ముందుగా కమిటీకి 800 రూ ఫ్రీజు గా చెల్లించవలసి ఉంటుందని గెలిపొందిన విజేతలకు మొదటి బహుమతి 25,000,రెండవ బహుమతి 15,000,మూడవ బహుమతి 10,000 గా ఇవ్వడం జరుగుతుందని తెలియజేసారు.పోటీలో పాల్గొనేవారు వర్రీ చంద్రశేఖర్ 9542840541,బత్తి లోకేష్ 7306911144 నెంబర్కి ఫోన్ చేసి టీమ్స్ పేర్లు నోమోదు చేసుకోవాలని తెలియజేసారు.



# నిరుపేద కుటుంబానికి వైద్యం నిమిత్తం డాక్టర్ గోపికృష్ణ సహాయం

**జయభేరి, పరవాడ :**

ఎలమంచిలి నియోజకవర్గంలో తులసి నగర్ లో నివాసం ఉంటున్న రమేష్ అనే వ్యక్తి చికెన్ సెంటర్ లో పనిచేస్తూ ప్రమాదవశాత్తు ఒక కాలు కాలిపోవడం జరిగింది. ఆస్పత్రికి వెళ్ళగా సర్జరీ వికటించి ఒక కాలు తీసివేయడం జరిగింది. నిరుపేద కుటుంబం కావడంతో మందులు ఖర్చులకి కూడా డబ్బులు లేని పరిస్థితిలో ఉన్నారని రాజు హెల్పింగ్ సర్వీస్ ద్వారా విషయం తెలుసుకున్న పరవాడ అనిత ఆప్టికల్స్ అధినేత కంటి వైద్య నిపుణులు కే గోపికృష్ణ మానవతా దృక్పథంతో నెలవారి మందులు కొని ఎలమంచిలి వారి నివాసానికి హెల్పింగ్ సర్వీస్ రాజుతో కలిసి వెళ్లి ఇవ్వడం జరిగినది. వారి కుటుంబ సభ్యులు గోపికృష్ణకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం రాజు మాట్లాడుతూ దాతలు ఎవరైనా సహాయం చేసే మనసు ఉంటే రాజు హెల్పింగ్ సర్వీస్ 9885555232 ఈ నెంబర్ కి ఫోన్ పే చేసి లేదా ఫోన్ చేసి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని ఆయన కోరారు.

# సుందరపును పరామర్శించిన పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజ్



**జయభేరి, పరవాడ:**

పెందుర్తి నియోజకవర్గం వైఎస్ఆర్సీపీ ప్రచార విభాగం అధ్యక్షుడు సుందరపు అప్పారావుకు ఇటీవల గుండె సంబంధిత శస్త్ర చికిత్స చెసుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్ళి వారిని పెందుర్తి మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ సమన్వయకర్త అన్నంరెడ్డి అదీప్ రాజ్ పరామర్శించారు.వారితో పాటు రాష్ట్ర కార్యదర్శి పైలా శ్రీనివాస్ రావు,జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు,జడ్పీటీసీ పైలా సన్యాసి రాజు,పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ చుక్క రామునాయుడు,వైస్ ఎంపీపీ బంధం నాగేశ్వర రావు,వెన్నెలపాలెం సర్పంచ్ వెన్నెల అప్పారావు,రాష్ట్ర సోషల్ మీడియా అధికార ప్రతినిధి కర్రి నర్సింగ్ రావు,వెంకటరావు, నెక్కల కన్నా బాబు,అదిబాబు ,సన్యాసి రావు,అప్పారావు, కాశి రావు,సిమ్మా సునీల్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నక్కపల్లి హెటెరో డ్రగ్స్ ప్రమాదంపై సమగ్ర విచారణ చేపట్టాలి

- ఫార్మాసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు గనిశెట్టి డిమాండ్



**జయభేరి, పరవాడ :**

హెటిరో డ్రగ్స్ ప్రమాదంపై సమగ్ర విచారణ చేసి చర్యలు తీసుకోవాలని ఫార్మాసిటీస్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. శనివారం పరవాడలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నక్కపల్లి హెటెరొ డ్రగ్స్ లో జరిగిన ప్రమాదంలో భద్రతా ప్రమాణాల యొక్క వైఫల్యం, డొల్లతనం మరోసారి బయటపడిందని అన్నారు. శుక్రవారం పరిశ్రమలో స్లాబ్ కూలి అసిస్టెంట్ మేనేజర్ మృతి చెందడం విచారకరమన్నారు. మృతి చెందిన ఉద్యోగికి కుటుంబానికి కోటి రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని యాజమాన్యంపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని గని శెట్టి డిమాండ్ చేశారు. మరో సీనియర్ మేనేజర్ స్వల్పంగా గాయపడటం చూస్తూ ఉంటే కనీసం పరిశ్రమలో భవనాలు యొక్క స్థితిగతులను కూడా యాజమాన్యం ఎప్పటికప్పుడే పరిశీలించడం లేదని అర్థమవుతుందన్నారు. యాజమాన్యంపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఇన్స్పెక్టర్ ఫ్యాక్టరీ కార్మిక శాఖ అధికారులు ఈ పరిశ్రమలో విచారణ చేయాలని గని శెట్టి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా నాయకులు ఆర్ రాము, జి దేముడు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# గొన్న కళాశాల లో యుథోరియా 2026 సెలబ్రేషన్స్



**జయభేరి, పరవాడ:**

లంకెలపాలెం గొన్న కళాశాలలో యుథోరియా 2026 టెక్ & కల్చరల్ ఫెస్ట్ ఫిబ్రవరి 6,7 తేదీలలో ఘనంగా నిర్వహించారు.ఈ టెక్ & కల్చరల్ ఫెస్ట్ లో భాగము గా స్పోర్ట్స్ , టెక్నికల్ ఈవెంట్స్ , కల్చరల్ ఈవెంట్స్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 100 మందికి పైగా స్టూడెంట్స్ వివిధ కాలేజెస్ నుంచి ఈ టెక్ & కల్చరల్ ఫెస్ట్ లో పాల్గొన్నారు. ఈ సందర్భము గా సెక్రెటరీ గొన్న హేమచంద్ర నాయుడు మాట్లాడుతూ టెక్ & కల్చరల్ ఫెస్ట్ విద్యార్థి లో ఉన్న ప్రతిభను ప్రదర్శించడానికి ఒక్క మంచి అవకాశము అని తెలియచేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా. పి ఎస్ ఎన్ . మూర్తి , విభాగాధిపతిలు ,ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.



## జోరుగా బిఆర్ఎస్ ఎన్నికల ప్రచారం

జయభేరి, దేవరకొండ :

దేవరకొండ 8 వ వార్డు ప్రజలు కారు గుర్తుపై ఓటు వేసి నన్ను ఆశీర్వదించండి అని అభ్యర్థి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ వార్డు సభ్యులను కోరినారు మీరందరూ నా కుటుంబంలాంటి వారు మీ సేవ చేయడమే నా ధర్మంగా భావిస్తున్నాను. రాబోయే ఎన్నికల్లో కారు గుర్తు పై పోటీ చేస్తున్న నాగేశ్ కి మీ పవిత్రమైన ఓటును దయచేసి ఆశీర్వాదంగా ఇవ్వమని భక్తిపూర్వకంగా కోరుకుంటున్నాను. మీ కుటుంబంలో జరిగే ప్రతి శుభకార్యానికి, కష్టసమయానికి నేను మీతో పాటు ఉండే వాడిగా భగవంతుడి సాక్షిగా మాట ఇస్తున్నాను. ప్రజా సంక్షేమమే దేవుడి సేవగా భావించి, స్వంత ఖర్చులతో డ్రైనేజ్ సౌకర్యం, శుద్ధి చేసిన తాగునీటి ఏర్పాటు, భద్రత కోసం సీసీటీవీ కెమెరాల ఏర్పాటు చేయడం నా బాధ్యతగా తీసుకుంటాను. మీ ఒక్క ఓటు ఒక సేవగా, ఒక ఆశీర్వాదంగా భావిస్తాను. అని అభ్యర్థి తెలియజేసినారు.

## కారు జోరుకు కాంగ్రెస్ నేతలు బేజారు

- దేవరకొండ మున్సిపాలిటీపై గులాబీ జెండా ఎగరడం ఖాయం



జయభేరి, దేవరకొండ :

గడిచిన రెండేండ్ల లో కాంగ్రెస్ పార్టీ హయాంలో దేవరకొండ నియోజకవర్గంలో నయా పైసా అభివృద్ధి జరగలేదు అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా 18 వ వార్డు లో ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ ను, ఆయన ఇచ్చే హామీలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు అని ఆయన అన్నారు. రెండేండ్ల కాంగ్రెస్ పాలన పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉన్నది అని ఆయన తెలిపారు. రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి గురించి అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి పట్టణ ప్రజల్లో అవగాహన కల్పించాలని కోరారు. దేవరకొండ మున్సిపాలిటీపై గులాబీ జెండా ఎగరడం ఖాయం అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కేతావత్ బిల్యా నాయక్, నేనావత్ కిషన్ నాయక్, వడత్య రమేష్, గాజుల ఆంజనేయులు, నీల రవికుమార్, కౌన్సిలర్ అభ్యర్థి వీరమోని అంజి గౌడ్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ నర్సరీ కోసం సర్వే నెంబర్ 3లో కబ్జా గురి అవుతున్న ప్రభుత్వ భూమి సేకరించాలి

- తీదేడు గ్రామంలో డంపింగ్ యార్డు, పల్లె ప్రకృతి వనం, పరిశీలించిన గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి



జయభేరి, చింతపల్లి :

చింతపల్లి మండలం తీదేడు గ్రామ నర్సరీ కోసం సర్వే నెంబర్ 3 లో కబ్జాకు గురి అవుతున్న ప్రభుత్వ భూమి సేకరించాలని అన్నారు. తీదేడు గ్రామంలోని డంపింగ్ యార్డు, గ్రామ నర్సరీ, పల్లె ప్రకృతి వనాలను యం.పి.డి.ఓ సుజాత గారితో కలిసి పరిశీలించడం జరిగిందన్నారు. గ్రామంలో గ్రామ నర్సరీ కోసం ప్రభుత్వం భూమిని కేటాయించాలని అన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో గ్రామ అభివృద్ధి కోసం గ్రామ నర్సరీలు, పల్లె ప్రకృతి వనాలు, డంపింగ్ యార్డులు నిర్మించారని ఆమె పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇడబోయిన వెంకటయ్య యాదవ్, మాజీ ఉప సర్పంచ్ ఉలుపాల శేఖర్ రెడ్డి, వార్డు సభ్యులు బొడ్డు పార్వతమ్మ యాదగిరి, మాదగోని కృష్ణ గౌడ్, గంటెల అలివేలు సోమయ్య, దాసరి కళమ్మ ముత్తయ్య, రెడ్డి పద్మ, మర్ల యాదగిరి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉలుపాల పురుషోత్తం రెడ్డి, వీరమల్ల వెంకటయ్య, ఉడుత శంకరయ్య, వీరమల్ల సత్తయ్య, వలమోని వెంకటయ్య, మునగాల అశోక్, APO శౌరి రెడ్డి ,టి.ఏ పకీర, పంచాయతీ కార్యదర్శి అశోక్, ఫీల్డ్ అసిస్టెంట్ చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ జోరుగా ప్రచారం



జయభేరి, దేవరకొండ :

మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా దేవరకొండ మున్సిపాలిటీలో 13, వార్డులలో ఇంటింటి ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరిన బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ 13వ వార్డు అభ్యర్థిగా పులిజాల భవానీ జాని కారు గుర్తుకు ఓట్లను వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు రవీంద్ర కుమార్, రాష్ట్ర నాయకులు బిలియా నాయక్, కిషన్ నాయక్, సీనియర్ న్యాయవాది గాజుల ఆంజనేయులు, అభ్యర్థి పులిజాల భవాని జానీ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా బుకింగ్ మొబైల్ యాప్

జయభేరి, తుర్కపల్లి, ఫిబ్రవరి 07 :




నేటి నుండి తుర్కపల్లి మండలంలో యూరియా యాప్ ద్వారా మాత్రమే యూరియాని పంపిణీ చేయడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారిని శ్రీ ఉమా తెలిపారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఆమె వివరాలు తెలుపుతూ రైతులందరూ యాప్ డౌన్లోడ్ చేసుకొని నేటి నుండి యూరియాను కింగ్ చేసుకోవాలని తెలిపారు. యూరియా బుకింగ్ యాప్ లో సులభంగా లాగిన్ అవ్వచ్చని, జిల్లాలోని రిటైలర్ల వారీగా అందుబాటులో ఉన్న యూరియా బ్యాగులో ప్రస్తుత స్టాకును ఎవరైనా తనిఖీ చేయవచ్చని, యూరియా బుకింగ్ పూర్తి చేయడానికి పట్టా భూ యజమాన్యుల ఆర్ఓఎఫ్ ఆర్ పట్టాదారులు, నాన్ పట్టా రైతులు, కౌలుదారులు మాత్రమే అర్హులని అన్నారు. మీ గుర్తింపు నిర్ధారించడానికి బుకింగ్ సురక్షితం చేయడానికి మీ పట్టా పాస్ బుక్ లో లింక్ చేయబడిన మొబైల్ నెంబర్ కు ఒక వన్ టైం పాస్వర్డ్ పంపబడుతుందని, రిటైలర్లు నివేదించిన రియల్ టైం స్టార్ట్ లభ్యత ఆధారంగా రైతులు యూరియా బ్యాగులను బుక్ చేయించుకోవచ్చు అని అన్నారు, మీ బుకింగ్ విజయవంతంగా పూర్తయిన తర్వాత మీరు రిఫరెన్స్ కోసం ఒక ప్రత్యేకమైన బుకింగ్ ఐడి రూపొందించబడుతుందని, మీ భూమిలో నమోదు చేయబడిన సాగు విస్తీర్ణం ఆధారంగా బుక్ చేసుకోవడానికి అందుబాటులో ఉంటుందని అన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.



## ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న కారు

జయభేరి, దేవరకొండ :

దేవరకొండ లో బిఆర్ఎస్ జోరుగా ప్రచారం ఇంటింటి ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరిన బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా దేవరకొండ మున్సిపాలిటీలో 12 వార్డులలో ఇంటింటి ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరిన బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు 12వ వార్డు అభ్యర్థిగా కేతావత్ సరోజపాండు కారు గుర్తుకు ఓట్లను వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు రవీంద్ర కుమార్, రాష్ట్ర నాయకులు వడితే రమేష్ నాయక్ బిలియా నాయక్, కిషన్ నాయక్, సీనియర్ న్యాయవాది గాజుల ఆంజనేయులు, గాజుల రాజేష్, అభ్యర్థి కేతావత్ సరోజ పాండు, సీనియర్ ఉద్యమ నేత లో నాయక్, ఇలియాస్ పటేల్, నజీర్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారంలో చల్లా జ్యోతి



జయభేరి, పరకాల, ఫిబ్రవరి 07:

పరకాల మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా పట్టణంలోని 1, 13వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి దుబాసి వెంకటస్వామి, అభ్యర్థి దగ్గు సునీత గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించిన పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి సతీమణి చల్లా జ్యోతి బిఆర్ఎస్ అభివృద్ధి పాలనను ప్రజలకు వివరిస్తూ ఓటర్ల మద్దతు కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల నేల ఆరోగ్య కార్డుల పంపిణీ



జయభేరి, తుర్కపల్లి, ఫిబ్రవరి 07 :

తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో సర్పంచ్ జేరిపోతుల కరుణాకర్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ద్వారా చేపట్టిన ప్రకృతి వ్యవసాయం కార్యక్రమంలో భాగంగా 125 మంది రైతుల నేల ఆరోగ్య కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈఓ జెస్సీ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ కార్యక్రమంలో 125 మంది రైతుల పొలాల నుండి మట్టి నమూనాలు తీసి వాటిని రాజేంద్రనగర్ మట్టి పరీక్షల ల్యాబ్ కు పంపించడం జరిగిందని, ల్యాబ్ లో వాటి పరీక్షలు జరిపి వాటికి ఇప్పుడు నేల ఆరోగ్య కార్డులు ఉత్పత్తి చేయబడిందని అన్నారు. ఈ నేల ఆరోగ్య కార్డులో రైతు పొలంలో ఉన్న భూసారం ఫలితాలు, పోషకాలు పరిణామం తక్కువ లేదా ఎక్కువ ఉన్నాయో అని తెలుస్తుందని, ఈ కార్డులో ఉన్న ఫలితాలను బట్టి రైతు ఎంత ఎరువులు తీసుకోవాలో తెలుస్తుందని, ఆ భూమి ఏ పంటకు ఉపయోగపడుతుందో తెలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జిట్ట బాలకృష్ణ, వార్డు సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

# అధికార పార్టీ తోనే అభివృద్ధి సాధ్యం

- 10వ వార్డు లో శ్రావణిని గెలిపించండి
- పదవ వార్డులో ప్రజలతో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..
- వార్డులో ఇంటింటి ప్రచారం చేసిన ఎమ్మెల్యే శంకర్, మాజీ ఎమ్మెల్యేలు ప్రతాప్ రెడ్డి, భీష్మ కిష్టయ్య

జయభేరి, షాద్ నగర్, ఫిబ్రవరి 07:



కాంగ్రెస్ పార్టీతోనే అన్ని విధాల అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. 10 వ వార్డు అభివృద్ధికి గతంలో ఎంతో చేశాం.. భవిష్యత్తులో ఇంకా చేస్తాం.. మీకు నిధులు కావాలంటే శ్రావణి రావాలి.. ఆమెను గెలిపించండి.. వార్డు అభివృద్ధిని నాకు వదిలిపెట్టండి.. అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పేర్కొన్నారు. 10వ వార్డు అభ్యర్థి నడికూడ శ్రావణికి మద్దతుగా మాజీ ఎమ్మెల్యేలు చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, భీష్మ కిష్టయ్యలతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కౌన్సిలర్ గా శ్రావణి, కాంగ్రెస్ నేతగా జమ్రుద్ ఖాన్ నిరంతరం వార్డులోనే ఉండి వార్డు ప్రగతికి అంకితభావంతో పని చేస్తారని అన్నారు. అభివృద్ధికి నిధులు ఇవ్వకపోతే తనతో కొట్లాడి నిధులు తీసుకువచ్చే సామర్థ్యం ఆ ఇద్దరికీ ఉందని పేర్కొన్నారు. వార్డు అభివృద్ధి దిశగా పయనించాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని సూచించారు. గతంలో బీఆర్ఎస్ కు ఓటు వేస్తే అభివృద్ధి పక్కన పెట్టారని, కౌన్సిలర్లకు రూపాయి నిధులు కూడా ఇవ్వలేదని ఆరోపించారు. వార్డులో ఎలాంటి సమస్యలు ఉన్న పరిష్కరించడంలో తాను ముందుంటానని, తనను నమ్మి తన అభ్యర్థులందరినీ గెలిపించాలని ఆయన కోరారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో అన్ని విధాల అభివృద్ధి చెందాలని ఏకైక లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ఆయన పేర్కొన్నారు.

# షాద్ నగర్ లో స్పీడు పెంచిన కారు

- ఎన్నికలలో భాగంగా ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

జయభేరి, షాద్ నగర్, ఫిబ్రవరి 07:



రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా 7వ వార్డులో ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ప్రచారంలో పాల్గొన్నారు. కారు హోరు హుషారు అనే లాగా ప్రజల స్వచ్ఛందంగా అధిక సంఖ్యలో కదిలి వచ్చి 7వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి ఈశ్వర్ రాజుకు గెలుపు కోరారు. మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ,,10 సంవత్సరాల కాలంలో షాద్ నగర్ నియోజకవర్గంలో అనుకున్న దానికన్నా ఎక్కువ అభివృద్ధి చేసి చూపించాం. ఏ వార్డులో చూసుకున్న సిసి రోడ్లు డ్రైనేజీ నిర్మాణాలు ఏ సమస్య ఆ మా దృష్టికొచ్చిన స్పందించి సమస్యను పరిష్కరించాం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న మాటలే చెప్తుంది గాని చేతల్లో చేసింది ఏమీ లేదు. ప్రజలు మా అభివృద్ధిని గుర్తుంచుకొని మీ అమూల్యమైన ఓటును 7వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి అయిన ఈశ్వర్ రాజుకు వేసి గెలిపించగలరని మనవి చేశారు. మా పార్టీ అధికారంలో ఉంటే డబల్ బెడ్రులు పంపిణీ జరిగి ఉండేదని అన్నారు. కౌన్సిలర్ అభ్యర్థి ఈశ్వర్ రాజు మాట్లాడుతూ,,7వ వార్డులో ఏ సమస్యను మా దృష్టికి వచ్చిన ఇప్పటివరకు నా సొంత నిధులతోనైనా సరే నేను పూర్తి చేశానని చెప్పారు. గత ఐదు సంవత్సరాల కాలంలో ప్రజలు నాకిచ్చిన అవకాశాన్ని సంపూర్ణంగా ఉపయోగించుకొని ఎన్నో విజయాలు ఎన్నో అభివృద్ధి పనులు చేయడం జరిగింది అని అన్నారు.

# ఎన్నికల్లో దూసుకుపోతున్న ఉంగరం

- షాద్ నగర్ మున్సిపల్ ఎన్నికల విస్తృత ప్రచారంలో 22 వ వార్డు కౌన్సిలర్ స్వతంత్ర అభ్యర్థి నల్లమోని బిక్షపతి కోడలు రాధిక ముదిరాజ్..
- ఉంగరం గుర్తుకు ఓటు వేయండి వార్డు అభివృద్ధికి కృషి చేస్తా...
- "నల్లమోని రాధిక ముదిరాజ్"..

జయభేరి, షాద్ నగర్, ఫిబ్రవరి 07:



షాద్ నగర్ లో దూసుకుపోతున్న ఉంగరం గుర్తు. 22వ వార్డు కౌన్సిలర్ స్వతంత్ర అభ్యర్థి నల్లమోని బిక్షపతి కోడలు నల్లమోనీ రాధిక ముదిరాజ్ విస్తృత ప్రచారంలో దూసుకుపోతున్నారు. శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నల్లమోని రాధిక ముదిరాజ్ మాట్లాడుతూ.... తమ గెలుపు కేవలం ప్రజల సంక్షేమం కోసం మాత్రమేనని తమని వార్డు ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి రంగంలో తీర్చిదిద్దుతానని అన్నారు. ఉంగరం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో తమను గెలిపించాలని వార్డు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మంచి కోసం ఒక్క అడుగు ముందుకు వేసి 22వ వార్డు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించి మన వార్డు అభివృద్ధికి శ్రీకారం చుట్టేలా ఓటర్ మహనీయులు ఆశీర్వదించాలని నల్లమోని రాధిక ముదిరాజ్ పేర్కొన్నారు.

## అబూజ్మాడ్ లో కొనసాగుతున్న ఆపరేషన్

జయభేరి, గడ్చిరోలి :

గడ్చిరోలి జిల్లాలో పోలీసులతో ఎదురుకాల్పుల్లో సిపిఐ (మావోయిస్టు) కీలక నేత ప్రభాకర్ సహా 7 మంది మావోయిస్టులు హతం అయ్యారు. గడ్చిరోలి డివిజన్ కమిటీ ఇన్చార్జ్, వెస్ట్ సబ్ జోనల్ బ్యూరో ఇన్చార్జ్, కోయ్ నెం.10 ఇన్చార్జ్ ప్రభాకర్ (కామారెడ్డి, తెలంగాణ) మృతి చెందాడు. ప్రభాకర్పై .25 లక్షల రివార్డు ఉంది. మూడు రోజుల ఆపరేషన్లో మొత్తం 7 మావోయిస్టుల మృతదేహాలు స్వాధీనం చేసుకున్నారు. మొత్తం నలుగురు పురుషులు, ముగ్గురు మహిళలు మృతి చెందారు. ఘటనాస్థలిలో 3 ఏకే 47లు, 1 ఎస్ఎల్ఆర్, 1 .303 రైఫిల్ స్వాధీనం చేసుకున్నారు. ఎదురుకాల్పుల్లో ఓ సి60 జవాన్ దీపక్ చిన్న మడవి (38) మృతి చెందాడు. దీపక్ చిన్న మడవికి ఆదివారం స్వగ్రామంలో పూర్తి గౌరవాలతో అంత్యక్రియలు జరగనున్నాయి. మరో జవాన్ జోగా మడవి గాయాల నుంచి కోలుకుంటున్నారు.

# గడప గడపకు బీఆర్ఎస్ నినాదంతో ప్రచారం

**జయభేరి, భైంసా :**



భైంసా మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో "గడప గడపకు బీఆర్ఎస్" నినాదంతో బీఆర్ఎస్ పార్టీ ప్రచారం ఉత్సాహంగా, ప్రజాదరణతో కొనసాగుతోంది. మున్సిపాలిటీ ఇంచార్జ్ జక్క వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో, సమన్వయ కమిటీ సభ్యులు విలాస్ గాదేవార్, డా. కిరణ్ కొమ్రేవార్, మాజీ జడ్పీ చైర్మన్ లోలం శ్యామ్ సుందర్, డా. పడకంటి రమాదేవి నాయకత్వంలో వివిధ వార్డుల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ప్రతి గల్లీ, ప్రతి ఇంటిని చేరే విధంగా బీఆర్ఎస్ శ్రేణులు పాదయాత్రలు చేపట్టి, గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో బీఆర్ఎస్ ప్రభుత్వం పోషించిన కీలక పాత్రను గుర్తుచేస్తూ, కారు గుర్తుపై ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు.

ప్రజల నుండి ప్రచారానికి విశేష స్పందన లభించగా, బీఆర్ఎస్ నాయకత్వంపై ప్రజలకు ఉన్న విశ్వాసం మరోసారి స్పష్టంగా కనిపించిందని పార్టీ నాయకులు తెలిపారు. భైంసా పట్టణ అభివృద్ధి, మౌలిక వసతులు, ప్రజా సంక్షేమమే తమ లక్ష్యమని ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలు వెల్లడించారు.

బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా భైంసా మున్సిపాలిటీ పరిధిలో ప్రచారాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని నాయకులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి, కొల్చూరి మహేష్, లేతాకుల రఘుపతి రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, అలాగే పింగళి జోగిరెడ్డి, బుల్లెట్ శంకర్, గోపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శేఖర్, అక్కల శ్రీనివాస్, తిరుపతి రెడ్డి, బాలకృష్ణ, విజయ్, కిరణ్ నాయక్, అక్షిత్ యాదవ్, అనిల్, వెంకటయ్య, రమేష్, నాగిరెడ్డి, లోకేష్ తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# కాలనీ సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తా

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**జయభేరి, ఉప్పల్ :**



డా. ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. శనివారం డా. ఏఎస్ రావు నగర్ డివిజన్ లో 14 కోట్ల రూపాయలు నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. వివిధ కాలనీల్లో సీసీ రోడ్ల నిర్మాణం.. దెబ్బతిన్న బీటీ రోడ్ల మరమ్మతులు & రీ-కార్పెటింగ్, అనుపురం కాలనీ, భవానీ నగర్, శ్రీనగర్ కాలనీ తదితర ప్రాంతాల్లో రోడ్డు అభివృద్ధి, ఆర్వోసీ బాక్స్ డ్రెయిన్ నిర్మాణం - భవానీ నగర్ రోడ్ నుండి ఈటిడిసి వరకు, శాంతివనం శ్మశానవాటిక అభివృద్ధి పనులు, మహేశ్ నగర్ గ్రౌండ్, విరాట్ నగర్ పార్క్‌లలో వాకింగ్ ట్రాక్, చైన్ లింక్ ఫెన్సింగ్, పార్క్ సౌకర్యాలు, దక్షిణ కమల నగర్‌లో కంపౌండ్ వాల్ మరమ్మతులు, ఓపెన్ జిమ్, బతుకమ్మ మడుగు ఏర్పాటు. ఈ అభివృద్ధి పనుల ద్వారా వార్డు-15లో మౌలిక సదుపాయాలు మరింత మెరుగుపడనున్నాయి. ఈ కార్యక్రమంలో BRS పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, BRS పార్టీ డివిజన్ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, BRS పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా కొనసాగుతున్న గులాబీ దండు

- 27,24,29వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించిన గండ్ర జ్యోతి
- బిఆర్ఎస్ లో చేరిన కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు

**జయభేరి, భూపాలపల్లి :**



భూపాలపల్లి మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు 27,24,29వ వార్డులో భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా 27వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వాసాల ఈశ్వరమ్మ, 24వ వార్డు మేకల రజిత, 29వ వార్డు గండ్ర హరీష్ రెడ్డికి మద్దతు తెలుపుతూ ప్రచారం చేసి వారిని మీ అమూల్యమైన ఓటును కారు గుర్తుపై వేసి గెలిపించాలని కోరిన వరంగల్ జిల్లా జడ్పీ మాజీ చైర్పర్సన్ & భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి. 29వ వార్డు కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు అల్లం ఉమా, రాజేశ్వరి కాంగ్రెస్ పార్టీ వీడి గండ్ర జ్యోతి సమక్షంలో బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గండ్ర జ్యోతి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని విమర్శించారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలంతా కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# ఖమ్మం జిల్లా ఎడులాపురం మున్సిపాలిటీలో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

- ఎడులాపురం వార్డు-2లో కాంగ్రెస్ ప్రచారం ఉత్సాహంగా... టీఎన్‌జీవోస్ కాలనీలో పాల్గొన్న – ఇర్షాద్ ఖాన్

**జయభేరి, ఉప్పల్ :**



మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ తరపున ఎడులాపురం మున్సిపాలిటీ వార్డు నెం.2 ఇన్‌చార్జిగా ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్)ను నియమించారు. ఈ నేపథ్యంలో ఖమ్మం జిల్లా ఎడులాపురం మున్సిపాలిటీలోని టీఎన్‌జీవోస్ కాలనీలో నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆయన చురుకుగా పాల్గొన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఎడులాపురం మున్సిపాలిటీ వార్డు నెం.2 కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఈనుగు స్వరూపతో పాటు ఈనుగు మహేష్, టెలికాం అడ్వైజరీ బోర్డు డైరెక్టర్ ఇమామ్ భాయ్, పర్వీన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అందరూ కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించి, కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ప్రజా సమస్యల పరిష్కారానికి పార్టీ తీసుకుంటున్న చర్యలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా కాలనీలోని ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పూర్తి మద్దతు ప్రకటించారు. ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్) మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని, రానున్న రోజుల్లో ప్రచార కార్యక్రమాలను మరింత ఉత్సాహంగా కొనసాగిస్తామని తెలిపారు.





## కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం

- తోటకూర వజ్రేష్ యాదవ్

**జయభేరి, మేడ్చల్ :**

రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. మేడ్చల్ నియోజకవర్గంలోని మూడు చింతలపల్లి మున్సిపల్ పరిధిలోని ఉద్దేమరి-అదిరస్పల్లి గ్రామాల్లో శనివారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం నిర్వహించిన ఇంటింటి ఎన్నికల ప్రచారం, కార్నర్ మీటింగ్, రోడ్ షోలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి, మాజీ డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమం, అభివృద్ధి, పారదర్శక పాలన కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడుతున్న పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని పేర్కొన్నారు. మేడ్చల్ నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు ప్రజల నుంచి విశేష మద్దతు లభిస్తోందని, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హజ్ కమిటీ మెంబర్ మహమ్మద్ ముజీబ్ రుద్దీన్, మేడ్చల్ జిల్లా RTO మెంబెర్ జైపాల్ రెడ్డి, మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, నువ్వు చింతలపల్లి మున్సిపాలిటీ అధ్యక్షుడు వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## కోదాడ మున్సిపాలిటీ లో విస్తృత ప్రచారం

- GHMC డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మ రెడ్డి



**జయభేరి, కోదాడ :**

కోదాడ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మున్సిపాలిటీ ఎన్నికల ఇన్‌చార్జి (ప్రభారీగా),GHMC డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మ రెడ్డి శనివారం ఉదయం 6:00 గంటల నుంచే కోదాడ మున్సిపాలిటీలోని దాదాపు 8 వార్డులలో బీజేపీ వార్డ్ మెంబర్ల అభ్యర్థులతో కలిసి విస్తృతంగా ప్రతి వీధి వీధినా ప్రతి గడప గడప నా ప్రచారం నిర్వహిస్తూ, బీజేపీ అభ్యర్థులకు మద్దతు కోరుతూ అభివృద్ధి సంకల్పాన్ని వివరించారు. ప్రజల నుంచి లభిస్తున్న విశేష స్పందనతో ప్రచారం ఉత్సాహంగా కొనసాగుతోంది. అదేవిధంగా రేపు కోదాడ మున్సిపాలిటీలో "రంగా థియేటర్" వద్ద జరగబోయే బహిరంగ సభకు విచ్చేస్తున్న తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సూర్యాపేట జిల్లా అధ్యక్షులు శ్రీలత రెడ్డితో, సీనియర్ నాయకులతో, స్థానిక బీజేపీ వార్డ్ అభ్యర్థులతో, వివిధ మోర్చాల నాయకులతో, కార్యకర్తలతో కలిసి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.



## బిఆర్ఎస్ అభ్యర్థి యమునశ్యామ్ గెలుపు ఖాయం

- మాజీ కార్పొరేటర్ విట్టల్ రెడ్డి

**జయభేరి, షామీర్పేట్ :**

టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి యమున శ్యామ్ గెలుపు ఖాయమని చైతన్యపురి డివిజన్ మాజీ కార్పొరేటర్ జిన్నారం విట్టల్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. అలియాబాద్ మున్సిపాలిటీ 9వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి యమునశ్యామ్ విజయాన్ని కోరుతూ ఆదివారం బిఆర్ఎస్ నాయకులు ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా విట్టల్ రెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి మల్లారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి పనులను గుర్తించి ప్రజలు మర్చిపోలేరని గుర్తుచేసుకున్నారు. బిఆర్ఎస్ తోనే అభివృద్ధి సాధ్యమని ప్రజలు గ్రహించారని, కాంగ్రెస్ ని నమ్మి మరొకసారి మోసపోయామని ప్రజలు బాధపడుతున్నారని అన్నారు. బి ఆర్ఎస్ అభ్యర్థిని తుమ్మ యమునశ్యామ్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అలియాబాద్ అభివృద్ధి ధ్యేయంగా బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి పని చేస్తారని అన్నారు. శ్యామ్ ప్రజల మనిషి అని, నిత్యం ప్రజా సమస్యలపై పోరాడతారని అన్నారు. 9వ వార్డు అభివృద్ధికై కృషి చేస్తాడని జిన్నారం అన్నారు. 9వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థిగా తుమ్మ యమున శ్యామ్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. విటల్ రెడ్డి ఆధ్వర్యంలో చైతన్యపురి నుంచి బిఆర్ఎస్ నాయకులు తరలివెళ్లి ముమ్మర ప్రచారం చేపట్టారు. ప్రచారంలో మాజీ కౌన్సిలర్ త్రివేది, నాయకులు పవన్ కుమార్, వీరన్న యాదవ్, నాగరాజు, విజయ్, ప్రవీణ్ చారి తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ అచీవర్స్ స్కూల్ గ్రాడ్యుయేషన్ లో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే



**జయభేరి, ఉప్పల్ :**

కుషాయిగూడ, నాగార్జున నగర్ కాలనీలోని రోడ్ నెం.3లో గల స్మార్ట్ అచీవర్స్ స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన "స్మార్ట్ అచీవర్స్ ఫెస్ట్ & గ్రాడ్యుయేషన్ సెరిమనీ" కార్యక్రమానికి ఉప్పల్ నియోజకవర్గ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, చిన్న వయస్సులోనే విద్యకు పునాది బలంగా వేసుకోవడం భవిష్యత్తు విజయాలకు మార్గం సుగమం చేస్తుందని పేర్కొన్నారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు BRS పార్టీ నాయకులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఆనంద జ్యోతి హైస్కూల్లో ఘనంగా ఫుడ్ ఫెస్టివల్


- ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి



**జయభేరి, మేడిపల్లి :**

జిహెచ్ఎంసి బోడుప్పల్ సర్కిల్ ఐఐసిటి కాలనీలోని ఆనంద జ్యోతి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు భాస్కర్ ఆధ్వర్యంలో ఫుడ్ ఫెస్టివల్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సింగిరెడ్డి పద్మారెడ్డి మాట్లాడుతూ.. మారుతున్న కాలంతోపాటు ఆహారపు అలవాట్లలో కూడా చాలా మార్పులు వస్తున్నాయని, నేటి పిల్లలు అనుపరితంగా జంక్ ఫుడ్ కు అలవాటు పడుతున్నారని, ఇలాంటి సమయంలో ఇలాంటి ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించడం వల్ల పౌష్టికాహారం ఆహారం, వాటి యొక్క ఆవశ్యకత పిల్లలకు తెలుస్తుందని, విద్యార్థులకు మెరుగైన విద్యతోపాటు, ఉచిత వైద్య శిబిరాలు, రక్తదాన శిబిరాలు వంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ప్రిన్సిపాల్ భాస్కర్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సునీత, ఉపాధ్యాయులు సంజీవ, వెంకట్, ప్రేమ్ బాబు, శైలజ, రమాదేవి, జయ, వైష్ణవి, మెహత, అనుష, ఫోరిన్ ,స్వాతి నరసింహ, ఏ శైలజ విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.





# ఓటీటీలో రవితేజ సంక్రాంతి హిట్ సినిమా.. 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'

సంక్రాంతి పండుగ సందర్భంగా తెలుగులో ఐదు సినిమాలు రిలీజయ్యాయి. ప్రభాస్ ది రాజాసాబ్, చిరంజీవి మన శంకరవరప్రసాద్ గారు, శర్వానంద్ నారీ నారీ నడుమ మురారి, నవీన్ పొలిశెట్టి అనగనగా ఒక రాజు, రవితేజ భర్త మహాశయులకు విజ్ఞప్తి సినిమాలు ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. సంక్రాంతి క్రేజ్ ను క్యాష్ చేసుకున్న ఈ సినిమాలన్నీ దాదాపు హిట్ అయ్యాయి. ఇప్పుడీ సినిమాలన్నీ ఓటీటీలనూ సందడి చేసేందుకు సిద్ధమయ్యాయి. ఇప్పటికే ప్రభాస్, శర్వానంద్ సినిమాలు ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతున్నాయి. మన శంకర వరప్రసాద్ గారు, అనగనగా ఒక రాజు సినిమాల అఫీషియల్ స్ట్రీమింగ్ డేట్స్ వచ్చేశాయి. అయితే మాస్ మహారాజా రవితేజ నటించిన భర్త మహాశయులకు విజ్ఞప్తి సినిమా ఓటీటీ రిలీజ్ గురించి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ఫ్యామిలీ ఎంటర్టైనర్ గా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా ఓ మోస్తరుగానే ఆడింది. బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లనే రాబట్టింది. అయితే రవితేజ అభిమానులతో పాటు సినీ ప్రేక్షకులు కూడా భర్త మహాశయులకు విజ్ఞప్తి సినిమాను ఓటీటీలో చూడాలనుకుంటున్నారు. ఈ మూవీ అఫీషియల్ స్ట్రీమింగ్ డేట్ కోసం ఎదురు చూస్తున్నారు. భర్త మహాశయులకు విజ్ఞప్తి సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ జీ5 సొంతం చేసుకుంది. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 13 నుంచి ఈ మూవీ ఓటీటీ స్ట్రీమింగ్ కు రానుందని తెలుస్తోంది. త్వరలోనే ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ కు సంబంధించి అధికారక ప్రకటన రాబోతున్నట్లు తెలుస్తోంది. కిషోర్ తిరుమల దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో రవితేజ డింపుల్ హయతి, ఆషిక రంగనాథ్ కథానాయికలుగా నటించారు. అలాగే సునీల్, మురళీధర్ గౌడ్, వెన్నెల కిషోర్, సత్య తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు.ఎస్ఎల్వి సినిమాస్ బ్యానర్‌పై బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మించిన ఈ సినిమాకు భీమ్స్ స్వరాలు అందించారు.

# బావబావమరిది ఫ్రస్ట్రేషన్



గత ఏడాది సంక్రాంతికి 'సంక్రాంతికి వస్తున్నాం' అంటూ సందడి చేసిన వెంకటేశ్, మొన్న సంక్రాంతికి 'మన శంకరవరప్రసాద్ గారు'తో కలిసొచ్చి బాక్సాఫీస్ వద్ద వసూళ్ల సునామీనే సృష్టించారు. ఈ రెండు విజయాలకూ పాత్రధారి వెంకీ అయితే.. ప్రధాన సూత్రధారి మాత్రం దర్శకుడు అనిల్ రావిపూడేనని ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు. రెండేళ్లుగా సంక్రాంతిని లక్ష్యంగా చేసుకొని ఈ ద్వయం విజయాలను అందుకుంటూనే ఉంది. ఇప్పుడు వచ్చే సంక్రాంతిని సైతం టార్గెట్ చేసింది. అందరూ అనుకున్నట్టు ఇది 'సంక్రాంతికి వస్తున్నాం' సీక్వెల్ కాదు. ఇదొక బావ - బావమరిదుల కథ.. వదినా మరదళ్ల మధ్య వారిద్దరూ ఎలా నలిగిపోయారు? ఈ క్రమంలో వారిద్దరి ఫ్రస్ట్రేషన్ ఏంటి? అనే ప్రశ్నల చుట్టూ అల్లుకున్న కామెడీ కథ ఇది. అందుకని ఇదేం 'ఎఫ్ 2' ఫ్రాంచైజీలో భాగం కానే కాదు. ఇదొక కొత్త కథ. ఇందులో బావ - బావమరిదులుగా వెంకటేశ్, ఫహాద్ ఫాజిల్ కనిపించనున్నారు. ఇక వదినా, మరదళ్లు ఎవరో తేలాలి. సాహు గారపాటి, సురేశ్ ప్రొడక్షన్స్ కలిసి నిర్మిస్తున్న ఈ చిత్రం రానున్న సంక్రాంతికి వినోదాల విందు చేయడం ఖాయమని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# అందాలతో అందరి మనసు దోచే ముద్దుగుమ్మ ఈషా రెబ్బా




అందాల చిన్నది ఈషా రెబ్బా గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అందం, అభినయం ఈ బ్యూటీ సొంతం. ఈ ముద్దుగుమ్మ ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటూ, తన గ్లామర్‌తో కుర్రకారు మతి పోగొడుతుంది. తాజాగా పింక్ డ్రెస్‌లో దిగిన బ్యూటిఫుల్ ఫొటోస్ షేర్ చేసింది. లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ సినిమాతో తెలుగు వెండితెరకు పరిచయమైన ముద్దుగుమ్మ ఈషా రెబ్బా. అంతకముందు అనే సినిమాతో హీరోయిన్‌గా తన కెరీర్ స్టార్ట్ చేసింది. ఇక ఈ బ్యూటీ చాలా సినిమాల్లో నటించి మెప్పించింది. కొన్ని సినిమాల్లో హీరోయిన్‌గా మెరవగా, చాలా సినిమాల్లో సెకండ్ హీరోయిన్‌గా, కొన్ని సినిమాల్లో కీలక పాత్రల్లో మెరిసింది. తన నటనతో ఎంతో మంది మదిని దోచుకుంది. ముఖ్యంగా తెలుగులో చాలా సినిమాల్లో నటించినప్పటికీ ఈ అమ్మడుకు ఆశించిన స్థాయిలో అవకాశాలు రావడం లేదని చెప్పాలి. దీంతో తమిళ, మలయాళం వైపు వెళ్లి అక్కడే వరసగా సినిమాలు చేస్తూ తన కంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంటుంది. ఇక రీసెంట్‌గా ఈ బ్యూటీ తెలుగులో ఓం శాంతి శాంతి శాంతి: మూవీలో నటించి, మరోసారి తెరపై సందడి చేసింది. ఈ ముద్దుగుమ్మ వరస సినిమాలతో బిజీగా ఉంటూనే, ఓ వైపు సోషల్ మీడియాలో కూడా యాక్టివ్‌గా ఉంటుంది. ఎప్పటికప్పుడు తన లేటెస్ట్ ఫొటోలతో కుర్రకారును మాయ చేస్తుంటుంది. తాజాగా ఈ చిన్నది పింక్ డ్రెస్‌లో తన క్యూట్‌నెస్‌తో అందరినీ ఆకట్టుకుంటుంది.



# ఐపీఎస్ సీతా పరశురామ్

'సామజవరగమన' చిత్రం ద్వారా హిట్ పెయిర్‌గా ప్రేక్షకుల్ని మెప్పించారు శ్రీవిష్ణు, రెబా మోనికా జాన్. ఇప్పుడీ జంట 'మృత్యుంజయ్' చిత్రంతో మరోమారు వెండితెరపై సందడి చేస్తున్నారు. ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్‌గా రూపొందిస్తున్న ఈ చిత్రానికి హుస్సేన్ షా కిరణ్ దర్శకుడు. శనివారం ఈ సినిమా నుంచి కథానాయిక రెబా మోనికా జాన్ ఫస్ట్‌లుక్‌ని విడుదల చేశారు. ఈ సినిమా ఆమె ఐపీఎస్ సీతా పరశురామ్‌గా పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనుంది. కథాగమనంలో ఆమె పాత్రకు చాలా ప్రాధాన్యత ఉంటుందని, పర్ఫార్మెన్స్ ప్రధానంగా ఆకట్టుకుంటుందని మేకర్స్ తెలిపారు. ఈ నెల 27న ప్రేక్షకుల ముందుకురాబోతున్న ఈ చిత్రానికి కాలభైరవ సంగీతాన్నందిస్తున్నారు. సందీప్ గుణ్ణం, వినయ్ చిలకపాటి నిర్మాతలు.

# చిరంజీవి రిజెక్ట్ చేసిన కథతో పవన్ కల్యాణ్ సినిమా.. కట్ చేస్తే.. ఊహించని రిజల్ట్





సినిమా కథల ఎంపికలో ఒక్కో హీరోకు ఒక్కో శైలి ఉంటుంది. డైరెక్టర్ కథ చెప్పేటప్పుడే కొందరు హీరోలు సినిమా రిజల్ట్ ను అంచనా వేస్తారు. కథలు తమకు సూటయితే వెంటనే ఒకే చెబుతారు. లేకుంటే సున్నితంగా రిజెక్ట్ చేయడమో లేదా మార్పులు చేర్పులు సూచించడమో చేస్తుంటారు. ఇక తెలుగు సినిమా ఇండస్ట్రీకి దొరికిన ఆణిముత్యం మెగాస్టార్ చిరంజీవి అని చెప్పవచ్చు. 150కు పైగా సినిమాలు చేసిన ఘనత ఆయన సొంతం. ఒక సినిమాను ఎంపిక చేసుకోవడంలో చాలా అంశాలు పరిగణనలోకి తీసుకుంటారు. ఈ మూవీ చేయాలా? వద్దా? చేస్తే హిట్ అవుతుందా? లేదా? ప్రేక్షకులకు నచ్చుతుందా? ఇలా చాలా విషయాలు కచ్చితంగా ఆలోచిస్తారు. అలా ఓ సినిమా విషయంలో చిరంజీవి, పవన్ కల్యాణ్ ల మధ్య ఆసక్తికర సంఘటన జరిగింది. ఓ డైరెక్టర్ చిరంజీవి వద్దకు కథ తీసుకుని వెళ్లారు. చిరంజీవి కూడా ఆ కథ విని చాలా బాగుందన్నారు. అయితే ఈ స్టోరీ తన ఇమేజ్ కి సెట్ కాదేమో అని చిరంజీవి అభిప్రాయపడ్డారు. అదే సమయంలో పవన్ కల్యాణ్ కు సెట్ అవుతుందని సూచించారట. అలా చిరంజీవి రిజెక్ట్ చేసిన కథతో పవన్ కల్యాణ్ చేసిన సినిమా ఏంటో తెలుసా అన్నవరం.సిస్టర్ సెంటిమెంట్ తో వచ్చిన అన్నవరం సినిమా యావరేజ్ రిజల్ట్ తో సరిపెట్టుకుంది. భీమినేని శ్రీనివాసరావు తెరకెక్కించిన ఈ సినిమాలో ఆసిన్ హీరోయిన్ గా నటించింది. ప్రేమిస్తే ఫేమ్ సంధ్య పవన్ సోదరి పాత్రలో మెప్పించింది. అభిమానులు ఈ మూవీపై భారీగా ఆశలు పెట్టుకున్నారు.. కానీ.. అన్నవరం సినిమా యావరేజ్ గా నిలిచింది. పవన్ కల్యాణ్ సినిమాల్లో సహజంగా ఉండే మాస్ అండ్ కమర్షియల్ ఎలిమెంట్స్ ఈ మూవీలో లేకపోవడం మైనస్ గా మారింది. అయితే డిస్ట్రిబ్యూటర్లు, నిర్మాతల పరంగా ఆ సినిమా కమర్షియల్ గా సేఫ్ అని భీమనేని శ్రీనివాస్ ఒక ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చారు.

Printed and Published, Editor & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. Cell: 9391 544 889. PRGI No: TGTEL/25/A0314. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com